WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, సమాచారసేకర్త బ్యూరోలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు వర్తమాన వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం

వరంగల్
మంగళవారం 8 అక్టోబర్ 2024
పేజీలు :8
హన్మకొండ - భూపాలపల్లి - ములుగు - మహబూబాబాద్ - జనగాం

# ఈ సీజన్‌లో సర్వే కష్టమే?

## పంటల సర్వే సందిగ్ధం!

## డిజిటల్ క్రాప్ సర్వేకు ఏఈవోల విముఖత

## సరిపడా సిబ్బంది లేకపోవడంతో చేతులేత్తేసిన వైనం



**జనగామ**

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన డిజిటల్ క్రాప్ సర్వేపై సందిగ్ధత ఏర్పడింది. పంటల సర్వేకు తాము ముందు కు రాలేమంటూ రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ విస్తరణా ధికారులు విముఖత వ్యక్తం చేస్తున్నారు. జిల్లాల్లో మండలాల వారీగా సరిపడా ఏఈవోలు లేకపోవడం తో పనిభారం అవుతుందంటూ చేతులెత్తేశారు. ఇదే విషయంపై రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఏఈవోలు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులకు వినతిపత్రాలు ఇస్తుండగా, తాజాగా జనగామ జిల్లాలోనూ ఏఈవోలు పంటల సర్వేకు దూరంగా ఉంటున్నామంటూ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డాక్టర్ రామారావుకు సోమవారం లేఖ ఇచ్చారు. దీంతో డిజిటల్ క్రాప్ సర్వేపై అయోమయం నెలకొంది. దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగానికి సంబంధించి అవసరమైన పక్కా ప్రణాళికలను తయారు చేసేందు కు గానూ కేంద్ర ప్రభుత్వం- మిగతా 3లో



### నేడు మేడారంలో

# మొక్క ముడుపు

## సారలమ్మ పూజారుల సంఘం ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం

## భక్తి, సంస్కృతి మేళవింపుతో పర్యావరణ పరిరక్షణ దిశగా ప్రయత్నం

**తాడ్వాయి**

సమ్మక్క–సారలమ్మ పూజారుల సంఘం ఆధ్వర్యంలో మంగళ వారం 'వన దేవతలకు మాటిద్దాం–మొక్క ముడుపు చెల్లిద్దాం' అనే నినాదంతో ఒక వినూత్నమైన మొక్క ముడుపు అనే గ్రామ పండుగకు శ్రీకారం చుట్టనున్నారు. భక్తి, సంస్కృతీ సంప్రదాయాల ద్వారా పర్యావరణ పరిరక్షణ దిశగా చేస్తున్న ప్రయత్నంలో మేడారం గ్రామం తొలి అడుగు వేయబోతోంది. దీనిలో భాగంగా నార్లాపూర్, చింతల్‌క్రాస్‌రోడ్ వద్ద నేడు ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమయ్యే కార్యక్రమానికి ప్రజలంతా హాజరుకావాలని మేడారం పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు తెలిపారు. అడవుల పునరుద్ధరణ, - మిగతా 3లో

# ఈ సీజన్‌లో సర్వే కష్టమే?

-మొదటిపేజీ తరువాయి

'డిజిటల్ అగ్రి మిషన్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగానే డిజిటల్ క్రాప్ సర్వే(డీసీఎస్)ను తీసుకొచ్చింది. దేశ వ్యాప్తంగా ఏ రాష్ట్రాల్లో ఏయే పంటలు, ఎంత విస్తీర్ణం లో సాగవుతున్నాయన్న పక్కా సమాచారాన్ని క్రోడీక రించి భవిష్యత్తు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నది కేం ద్రం ఉద్దేశ్యం. ఇందులో భాగంగా గత ఏడాది తీసుకొ చ్చిన ఈ కార్యక్రమం దేశంలోని ఆంధ్రప్రదేశ్, మహారా ష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, మధ్యప్రదేశ్, ఒడిషా వంటి రాష్ట్రాలలో గత ఏడాది నంచే అమలు అవుతోంది. తె లంగాణలో మాత్రం ఈ ఏడాది నుంచి పూర్తి స్థాయి లో అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

**సరిపడా సిబ్బంది లేక..**

పంటల సర్వే నేపథ్యంలో జిల్లాలో సరిపడా సిబ్బం ది లేకపోవడంతో తాము సర్వే చేయలేమంటూ ఏఈవోలు చేతులేత్తేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా 12 మండలాల పరిధిలో 62 క్లస్టర్లు ఉన్నాయి. ఒక్కో క్లస్టర్ పరిధిలో సుమారు 6 వేల నుంచి 10 వేల ఎకరాల వరకు భూములు ఉంటాయి. ఒక్కో క్లస్టర్‌కు ఒక్కో ఏఈవో ఉండగా జిల్లాలో 62 మంది ఏఈవోలు ఉన్నారు. ఇందులో 40 మంది మహిళా ఏఈవోలే ఉన్నారు. కాగా.. ఒక్కో ఏఈవో తమ క్లస్టర్ పరిధి మొత్తాన్ని సర్వే చేయడం కష్టతరమైన పనిగా చెబు తున్నారు. గత ఏడాది క్రాప్ బుకింగ్‌కు సంబంధించి జనగామ జిల్లాలో జనగామ మండలాన్ని పైలట్ కింద తీసుకొని సర్వే నిర్వహించారు. ఆ సమయంలో జనగామ మండలంతో పాటు నర్మెట్ట, బచ్చన్నపేట మండలాలకు చెందిన 14 మంది ఏఈవోలకు పైలట్ మండలంలో క్రాప్ బుకింగ్ బాధ్యతలు ఇచ్చారు. ఈ 14 మంది ఏఈవోలు ఒక్క జనగామ మండలంలో సర్వే పూర్తి చేయడానికి మూడు నెలల సమయం పట్టింది. ఈ లెక్కన ఒక్కో ఏఈవో తమ క్లస్టర్‌లో సర్వే పూర్తి చేయాలంటే ఆరు నెలల పడుతుందని ఏఈవోలు అంటున్నారు.

**పంటల ఫోటోలతో సహా సర్వే**

ప్రభుత్వం చెబుతున్న సర్వే విధివిధానాలపై ఏఈవోలు అయిష్టంగా ఉన్నారు. గతంలో పైలట్ కింద చేసిన సర్వేలో కేవలం పంటల వివరాలను మాత్రమే నమోదు చేయాల్సి ఉండగా ఈసారి చాలా వరకు మార్పులు చేశారు. ప్రతి ఏఈవో తమ క్లస్టర్ పరిధిలోని ప్రతి రైతు, ప్రతి ఎకరం, ప్రతి పొలం వద్దకు వెళ్లి సర్వే చేయాల్సి ఉంటుంది. రైతు పేరు, సర్వే నంబర్, సబ్ సర్వే నంబర్, ఆయా సర్వే నంబర్ల లో ఏయే పంటలు సాగు చేశారు అన్న వివరాలతో పాటు పంట ఫొటోలు కూడా యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. ఈ క్రమంలో ఏఈవో ఉన్న ప్రాంతం నుంచి అక్షాంశాలు, రేఖాంశాలు యాప్‌లో నమోదు అవుతా యి. దీని వల్ల ఏఈవో కచ్చితంగా క్షేత్రస్థాయికి వెళ్లాల్సి న పరిస్థితి ఏర్పడింది. దీనితో పాటు పలు ప్రాంతాల్లో సిగ్నల్ సమస్య వల్ల క్రాప్ బుకింగ్ సర్వే ఆలస్యం అవుతోంది. రిమోట్ ప్రాంతాల్లో ఫోన్లలో ఛార్జింగ్ అయిపోవడంతో పాటు మహిళా ఏఈవోలకు వ్యక్తిగ తంగా ఇబ్బంది ఏర్పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యం లో ఏఈవోలు పంటల సర్వేకు విముఖత వ్యక్తం చేస్తు న్నారు. కాగా.. ఇతర రాష్ట్రాల్లో పంటల సర్వే కోసం ఏఈవోలకు సహాయకులను కేటాయించారు. దీంతో ఆయా రాష్ట్రాల్లో వ్యవసాయ శాఖ అధికారులపై పని ఒత్తిడి పడడం లేదు. కొన్ని రాష్ట్రాల్లో ఏజెన్సీల ద్వారా సహాయకులను నియమించారు. ఇదే క్రమంలో తెలం గాణలో ఏఈవోకు సహాయకులను కేటాయిస్తే సర్వేకు తాము సిద్ధమేనని అంటున్నారు. దీనిపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. కాగా.. ప్రస్తుతం వానాకాలం సీజన్ సాగు పూర్తయి వరి పంట కోతల సీజన్ కూడా ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ఏఈవోలు సర్వేకు సిద్ధపడి ఇప్పటికిప్పుడు ప్రారంభించినా వానాకాలం పంటల సాగు సర్వే పూర్తి చేయడం అసాధ్యమన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఈ క్రమంలో ఏఈవో సమస్యలను పరిష్కరించి వారికి అవసరమైన శిక్షణ, ట్యాబ్‌లు అందించి రబీ సీజన్ నుంచి సర్వే ప్రారంభిస్తే బాగుటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# అమెరికాలోని వర్జీనియా నగరంలో
# వైభవంగా దసరా, బతుకమ్మ వేడుకలు

**పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు**

అమెరికా వాషింగ్టన్ డీసీ లోని గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్, వాషింగ్టన్ డీసీ చాప్టర్ ఆధ్వర్యంలో దసరా, బతుకమ్మ వేడుకలు వైభవంగా జరిగాయి. వాషింగ్టన్ డీసీ పరిధి వర్జీనియాలోని అష్బర్న్ ఇండిపెండెన్స్ హై స్కూల్ ఆడిటోరియంలో నిర్వహించిన ఈ మెగా ఈవెంట్ కు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ సభ్యులతో కలిసి జ్యోతి ప్రజ్వాలన చేసి మంత్రి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన 7 వేలకు పైగా మంది ప్రవాసీయులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. మహిళలు, చిన్నారులు తీకొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆడి పాడారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..' అంటూ ఆడపడుచులు సామూహికంగా పాడుతూ, చప్పట్లు కొడుతూ కోలాటాలు, సాంప్రదాయ నృత్యాలు చేస్తూ.. లయబద్దంగా కదులుతుంటే ఆడిటోరియం అంతటా సందడి నెలకొంది. వారిని అనుసరిస్తూ కుటుంబ సభ్యులు చప్పట్లు కొట్టారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు పోతురాజులు, హైదరాబాదీ బ్యాండ్ చేసిన సందడి అంతా ఇంతా కాదు. మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతితో పాటు తెలంగాణ సంస్కృతిని ప్రపంచం నలుమూలల ప్రతిబింబిం చేలా పండుగలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నా రు. తమ సంస్కృతి, సాంప్రదాయాలు మరువకూడదని, భావితరాలకు వారసత్వంగా అందించాలన్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎన్‌ఆర్‌ఐ లు అందించిన సహాకారం మరువలేనిదని తెలిపారు. అనంతరం యూఎస్ గవర్నమెంట్ హౌస్ ఆఫ్ డెలిగేట్స్ అందరూ కలిసి గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ (ఉం) వాషింగ్టన్ డీసీ ఛాప్టర్ కు ప్రోక్లమేషన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్జీనియా డెలిగేట్ శ్రీనివాసన్ కన్నన్, అటార్నీ జనరల్ జేసన్ ఎస్. మియారెస్, లౌడన్ కౌంటీ సూపర్వైజర్ లౌరా సావినో, లౌడన్ కౌంటీ స్కూల్ బోర్డు డాక్టర్ సుమేరా రషీద్, డెమొక్రాట్ పార్టీ నేత శ్రీధర్ నాగిరెడ్డి, ఉం వాషింగ్టన్ డీసీ చాప్టర్ ప్రెసిడెంట్ మునుకుంట్ల తిరుమల్ రెడ్డి , చైర్మన్ కళావల విశ్వేశ్వర్, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ పడూరు శ్రీవన్ రెడ్డి , నేషనల్ ట్రెజరర్ ముద్దసాని సుధీర్, బోర్డ్ ఆఫ్ ట్రస్టీ నంది సమరేంద్ర, దేశినేని సంపత్, ఉం వనిత టీమ్ తెలకుంట్ల జయశ్రీ , ప్రత్యూష నారపరాజు, సేరిపల్లి రేఖ తదిరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి వారు కృతజ్ఞతలు

## నేడు మేడారంలో మొక్క ముడుపు

-మొదటిపేజీ తరువాయి

ప్లాస్టిక్ వినియోగం, విష సంస్కృతిని తగ్గించేందుకు వన భోజన సంస్కృతిని ప్రపంచ పండుగలా పరిచయం చేస్తున్న గ్రామ పండుగను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆదర్శవంతమైన సుస్థిర మేడారం దిశగా వేస్తున్న తొలి అడుగు ఈ చిరు ప్రయత్నంలో కుటుంబ సభ్యులందరితో తప్పకుండా పాల్గొనాలని ఆయన కోరారు.

## ఎస్ఎల్బీసీ కంప్లీట్ చేస్తా
## అన్న అల్లుడు లేడు కొడుకు లేడు తండ్రి లేడు

**మంత్రి కోమటిరెడ్డి**

**దేవరకొండ :** దేవరకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దేవరకొండ, నాగార్జున సాగర్ ఎమ్మెల్యేలు బాలు నాయక్, జయవీర్ రెడ్డి పాల్గొన్నారు. చైర్మన్‌గా జమున మాధవరెడ్డి, వైస్ చైర్మన్ గా సర్వయ్య, డైరెక్టర్లు, పాలక వర్గం ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ డిండి ప్రాజెక్టు నక్కలగండి ద్వారా అన్ని కాలువలకి నీళ్లు ఎలా పంపాలి అని ఎప్పుడూ ఆలోచించే వాళ్ళం మేము. రైతుల సమస్యలు పరిష్కరించే పదవే మార్కెట్ కమిటీ పదవి. రైతుల కోసమే ఎస్ఎల్బిసి నీ ప్రారంభించామని అన్నారు. 2013 ఎన్నికల్లో బలు నాయక్ నీ ఒడగొట్టడానికి కుర్చీ వేసుకుని ఎస్ఎల్బీసీ కంపిల్ట్ చేస్తా అని చెప్పి ఎవ్వరూ దిక్కు లేకుండా పోయారు. ఎస్ఎల్బీసీ కంప్లీట్ చేస్తా అన్న అల్లుడు లేడు కొడుకు లేడు తండ్రి అందరూ ఎటుపోయారో తెలియదు. నాలుగున్నర లక్షల ఎకరాలకు సాగు నీరు అందించడమే మా లక్షం. దుర్మార్గుడు కేసీఆర్ సొరంగాన్ని పండబెడ్తే దేవుడు కేసీఆర్ నీ ఫాం హౌస్ లో పండ పెట్టిండు. మిషన్ భగీరథ ద్వారా ఇంటికి నల్ల అని చెప్పి డబ్బులు అన్ని వృధా చేశారు. ఎస్ఎల్బిసికి బదులు పనికి మాలిన కాళేశ్వరానికి డబ్బులు వృధా చేశారు. కేసీఆర్ జగదీష్ రెడ్డి హరీష్ రావు నల్గొండకు అన్యాయం చేశారు. .రైతుల కోసం 2 లక్షల రుణమాఫీ చేస్తా అని చెప్పాం చేశామని అన్నారు. హరీష్ రావు మి ప్రభుత్వం ఉన్నప్పుడు లక్ష రూపాయల రుణమాఫీ ప్రకటించి 15000.20000 వేసి మిత్తిలకే పోయినవి ఇంకా సిగ్గు లేకుండా మమ్మల్ని అంటుండు. దేవరకొండ నియోజకవర్గం లో 4000 ఇల్లు ఇస్తం. .వాళ్ళ లగా డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తా అని చెప్పి ఇవ్వకుండా ఉండము. ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి తీరుతాం. పది ఏళ్లు అధికారం ఇస్తే 7లక్షల కోట్లు అప్పుచేసి పోయిండు కానీ ఒక్క ఇల్లు కట్టింది లేదు. .మాది పనిచేసే ప్రభుత్వం.ప్రపంచం లో ఎక్కడా కుడా ఈలాంటి సొరంగం లేదు. నెలలో ఎస్టి ఎస్సీ బీసీ హాస్టల్ లు ఏర్పాటు చేస్తాం. కేసీఆర్ ఎక్కడా ఉండొ తిలిదు. అసంబ్లి రాడని అన్నారు. మూసి క్లీన్ చెయ్యొద్దు అంటున్నా హరీష్ రావు కేటీఆర్ ఫ్యామిలీతో పోయి నెల రోజులు మూసి పక్కన ఉందం. .అరె అండ్ బి శాఖ ద్వారా అన్ని గ్రామాల్లో రోడ్స్ వేయించుకోకపోతే నా పేరు వేకంట్ రెడ్డి నే కాదు. 10 ఏళ్ళకెల్లి జగదీష్ రెడ్డికి ఎస్ఎల్బీసీ ఉదయ సముద్రం తెలియదు మొహం కిందికి వేస్తే ఎత్తడం తెలియదు. .నల్గొండ జిల్లా అంటేనే కాంగ్రెస్ కంచు కోట మళ్ళీ ఎలక్షన్ లో ఎవ్వరినీ కూడా మళ్ళీ కాళు ్ళ పెట్టనివ్వమని అన్నారు.

## క్షుద్ర పూజల కలకలం

**ఖమ్మం :** ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలంలో క్షుద్ర పూజలు స్థానికులను కలవరపెడుతున్నాయి. గత రాత్రి ఆదివారం కావడంతో గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు చేసి, క్షుద్ర పూజలకు వినియోగించిన వస్తువులను ఒక మూటగా కట్టి మూడు రోడ్లు కలిసిన ప్రాంతంలో వేయడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలోనీ తుంబూరు, సదాశివపేట, భీమవరం మూడు గ్రామాలు, మూడు దారులు కలిచే ప్రాంతంలో ఈ క్షుద్ర పూజలు నిర్వహించిన సామాగ్రిని మూటగట్టి పెట్టడంతో.. ఆ ప్రాంతంలోని రైతులు తమ పొలాలకు వచ్చేందుకు భయపడుతున్నారు. ఈ ప్రాంతంలో నిత్యం క్షుద్ర పూజలు జరుగుతుండటంతో రైతులు పొలాలకు రావాలంటే

# జాతీయ స్థాయిలో శ్రీ వివేక వర్థిని విద్యార్థుల ప్రతిభ




**కేసముద్రం, అక్టోబర్ 07(ప్రజాజ్యోతి):**
తెలంగాణ ఫైబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 4 నుండి 6వ తేదీ వరకు హన్మకొండ జిల్లా పెంబర్తి లో జరిగిన జాతీయస్థాయి ఫైబాల్ పోటీలలో శ్రీ వివేకవర్థిని విద్యార్థులు సత్తా చాటినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర బాలుర జట్టు తరపున పాఠశాల విద్యార్థులు జీ.ఆదర్శ్, పి.అయ్యప్ప, యస్.యశ్వంత్, ఎం.అజయ్ లు పాల్గొని జాతీయస్థాయిలో ప్రథమ స్థానం, రాష్ట్ర బాలికల జట్టుకు పాఠశాలకు చెందిన జి.మంజుల సారథ్యం వహించడమే కాకుండా విద్యార్థినులు జి.ఐశ్వర్య, వి.సింధు, జె.రాజేశ్వరిలు పాల్గొని జాతీయస్థాయిలో తృతీయ స్థానం పొందినట్లు యాకాంతం గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో విద్యార్థులను మరియు పిఈటి డెక్క లక్ష్మీనారాయణ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిర్ర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు మార్కెట్ నూతన చైర్మన్ కు శుభాకాంక్షలు

-రేపు బుధవారం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



**ఆత్మకూరు, అక్టోబర్ 07, (ప్రజా జ్యోతి):**
ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ నూతన చైర్మన్ గా ఎన్నికైన బీరం సునంద సుధాకర్ రెడ్డి కి కేవీఎం డెవలపర్స్ ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం హనుమకొండ లోని ఆయన గృహంలో వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచి స్థాయి నుండి మార్కెట్ చైర్మన్ స్థాయికి ఎదిగినందుకు సంతోషం వ్యక్తం చేశారు. చైర్మన్ ఎన్నికకు సహకారం అందించిన ఎమ్మెల్యేలు ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు లకు కృతజ్ఞతలు తెలిపారు. రేపు బుధవారం రోజున నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

– కబడ్డీ పోటీలు కమిటీ అధ్యక్షులు షేక్ ఖాదర్



**కేసముద్రం ,అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి):**
క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక ఆరోగ్యానికి దోహద పడతాయనిషేక్ ఖాదర్అన్నారు.మండలంలోనిఅర్పనపల్లి గ్రామంలో కేసముద్రం మరియు ఇనుగుర్తి మండల స్థాయి కబడ్డీ పోటీలు కమిటీ అధ్యక్షులు షేక్ ఖాదర్ సోమవారం ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా షేక్ ఖాదర్ మాట్లాడుతూ గ్రామీణ క్రీడలు యువకులను, విద్యార్థులను ఎంతగానో ప్రోత్సహిస్తాయని, గ్రామీణ స్థాయిలో ప్రోత్సాహం లభిస్తే గొప్ప క్రీడాకారులుగా తయారవుతారని, క్రీడలతో శారీరకంగా, మానసిక పటిష్టంగా తయారవుతారని తెలిపారు. కబడ్డీ క్రీడలు ఈనెల 8 మరియు 9 తేదీలలో నిర్వహించబడుతాయని, డ్యాన్స్ పోటీలు ఈనెల 10 వ తేదీన సాయంత్రం నిర్వహించబడతాయని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కబడ్డీ టోర్నమెంట్ ప్రధాన కార్యదర్శి ఏల్పుగొండ మధుకర్, ఉపాధ్యక్షులు గంధం రమేష్,కోశాధికారి గంధసిరి యాకాంబ్రం సాంస్కృతిక కమిటీ అధ్యక్షులు షేక్ జాని, ప్రధాన కార్యదర్శి బుడిగబోయిన అశోక్, ఉపాధ్యక్షులు సింగని వెంకటేష్, కోశాధికారి సింగని మహేష్, గ్రామ పెద్దలు చీర వీరస్వామి సభ్యులు కందాల రమేష్, షేక్ చాంద్ పాషా, పిట్టల సుధాకర్, గంధం భరత్, షేక్ అజిత్, షేక్ ముజాహిద్, షేక్ సద్దాం తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గా సంజీవ రెడ్డి బాధ్యతల స్వీకరణ





**కేసముద్రం, అక్టోబర్ 07(ప్రజాజ్యోతి):**
కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. చైర్మన్ గా కల్వల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి సన్నిహితులు గంట సంజీవరెడ్డి, వైస్ చైర్మన్ గా మరిపెడ కు చెందిన పెద్ద బోయిన ఐలయ్య, డైరెక్టర్ లుగా సంకేపల్లి నారాయణరెడ్డి, చింతకుంట్ల యాదగిరి, మహమ్మద్ ఆయూబ్ ఖాన్, ఆవుల శ్రీనివాస్, కాకి విజయ, కొట్టం రాము, గుగులోత్ వీరన్న, చిదురాల వసంతరావు, ఓలం రమేష్ తదితరులు తమ బాధ్యతల్ని స్వీకరించారు. మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, ఇనుగుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కూరెల్లి సతీష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల మురళి, పిసిసి సభ్యులు గుగులోత్ దస్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశంలోనే ప్రత్యేక గుర్తింపు కలిగిన కేసముద్రం అభివృద్ధికి కృషి చేస్తామని చైర్మన్ తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లను పలువురు నాయకులు, మార్కెట్ సిబ్బంది, దడువాయిలు, వివిధ పార్టీల నాయకులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# స్వతంత్ర అభ్యర్థిగానే పట్టభద్రుల ఎమ్మెల్సీ పోటీలో ఉంటా.

-ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**భీమదేవరపల్లి అక్టోబర్ 7 ప్రజా జ్యోతి :**
స్వతంత్ర అభ్యర్థిగానే పట్టభద్రుల ఎమ్మెల్సీ పోటీలో ఉంటానని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు.సోమవారం ముల్కనూర్ ఎస్.ఆర్.కె పాఠశాలలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల అభివృద్ధికి కృషి చేసిన తనను ట్రస్మా యాజమాన్యాల సహకారంతో స్వతంత్ర అభ్యర్థిగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్, ఉమ్మడి జిల్లాలలో 2500 పైగా ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయని ఆయా పాఠశాలలో పనిచేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ గ్రాడ్యుయేట్ అభ్యర్థులతో పాటు, ఆయా పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులందరూ సహకారం అందిస్తున్నారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల గాక వివిధ రంగాలలో పనిచేస్తున్న పట్టభద్రులు తనకు మద్దతు ఇస్తున్నారని అన్నారు. తనపై ప్రతిపక్ష నాయకులు గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి వైదొలిగారని, మళ్లీ అదే పునరావృతం అవుతుందని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. కానీ తాను ట్రస్మా సంక్షేమం కొరకు అప్పుడున్న పరిస్థితులలో వైద్యులు కలిసి వచ్చిందని, తద్వారా ప్రైవేట్ పాఠశాలల కొన్ని కీలక సమస్యలు పరిష్కారం అయ్యాయని అన్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా ఖచ్చితంగా నిలబడి గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాలు నిరుద్యోగ భృతి ఇస్తానని హామీ ఇచ్చి మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పట్టబద్రుల అప్లికేషన్ దరఖాస్తు విలేకరుల సమక్షంలో విడుదల చేశారు. నియోజకవర్గంలోని ప్రతి ప్రైవేట్ పాఠశాలలో ఉచితంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ దరఖాస్తును నమోదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కాశిరెడ్డి ఆదిరెడ్డి, కరీంనగర్ జిల్లా ట్రెజరర్ రంగు శ్రీనివాస్, హుస్నాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు కాయిత నారాయణరెడ్డి, బుర్ర రాజేందర్ ,సమ్మిరెడ్డి ,నరసింహారెడ్డి, దస్తరి ఉమా మహేశ్వర్ ,రమేష్, మల్లేష్ ,శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య కార్యకర్తకు మార్కెట్ డైరెక్టర్ అవకాశం

**- రైతులకు సేవ చేస్తానని హామీ**

**దామెర, అక్టోబర్ 07, (ప్రజా జ్యోతి):**

సామాన్య కార్యకర్తనైన తనకు ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ అవకాశం కల్పించారని నూతన డైరెక్టర్ సోనబోయిన రవి తెలిపారు. శనివారం ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కమిటీ నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా సోమవారం రవి మాట్లాడుతూ పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆశీస్సులతో కష్టపడి పని చేసిన కార్యకర్తలకు గుర్తింపునిస్తూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అనుక్షణం పరితపించిన బీరం సునంద సుధాకర్ రెడ్డి ని ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా నియమించి నందుకు శుభాకాంక్షలు తెలిపాడు. సోనబోయిన రవి సాదాసీదా కార్యకర్తను అయిన నన్ను మార్కెట్ కమిటీలో డైరెక్టర్ గా నియమించబడడానికి, తనకు సహకరించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ దామెర మండల అధ్యక్షులు మన్నెం ప్రకాష్ రెడ్డి, సీనియర్ నాయకులు సదిరం పోషయ్య, గుడిపాటి శ్రీధర్ రెడ్డి, పోల్సాని అనిల్ రెడ్డి, గంగిడి శ్రీధర్ రెడ్డి, బిల్లా రమణారెడ్డి, కదం నగేష్, సదిరం లింగయ్య, కరా?కర్, యూత్ అధ్యక్షులు రతన్, రజనీకర్, రవి కుమార్,హరీష్, మధు, దామెర గ్రామ ముఖ్య కార్యకర్తలు, రైతులు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపాడు.



# ఘనంగా సామూహిక కుంకుమ పూజ

**-వివేకానంద యూత్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు**

**భీమదేవరపల్లి, అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి :**

ఘనంగా సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. సోమవారం మండలం లోని ముల్కనూర్ గ్రామం లో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో కొలువైన శ్రీ దుర్గా దేవి వద్ద 30 మంది ఆడపడుచులు కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అందరూ ఉపవాస దీక్షతో ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కుంకుమార్చన కార్యక్రమానికి వచ్చినవారు వేద పండితులు శివ చెప్పిన విధంగా మంత్రాల ఉచ్చరణతో భక్తిపార్వశంతో మునిగిపోయారు. కుంకుమార్చన పూజ ఎక్కడైనా ఒకరు లేదా ఇద్దరితో చేయిస్తారు. కానీ ఇక్కడ మాత్రం కాలనీవాసులు మొత్తం ఎంతమంది దేవుని సన్నిధిలో కుంకుమార్చన చేసుకునేందుకు ఎటువంటి ఆంక్షలు లేవని అందరూ పాల్గొనే అవకాశాన్ని యూత్ సభ్యులు కల్పించారు.ప్రతి ఏటా నిర్వహించే కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొనడం, వివేకానంద యూత్ నిర్వాహకులు కూడా ఏర్పాట్లు చేసి కుంకుమ పూజ నిర్వహించినందుకు ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందని అర్చన పూజలో కూర్చున్న ఆడపడుచులు తమ అభిప్రాయం తెలపడం జరిగింది. ప్రతి ఏటా నిర్వహించే విధంగా ఇలాగే కుంకుమ పూజ కార్యక్రమాన్ని, కొనసాగిస్తామని మండప నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వివేకనంద యూత్ కమిటీ నిర్వాహకులైన బైరి రాంబాబు ,ఉదుత శ్రీనాథ్ ,బైరి సదానందం,త్రిజ్ఞానేష్, లోకేష్ అభినయ్, చాణక్య, లోహితాక్షు,శివ, అనిరుద్, విశ్వజిత్, అక్షయ్, బైరి శ్రీలత, సునీత,ఉదృమ చందన, నికిత, దగ్గరుండి కుంకుమార్చన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.



# ధరల అదుపులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**-సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్**

**-బెల్లంకొండ వెంకటేష్ మండల కార్యదర్శి**

**బచ్చన్నపేట అక్టోబర్ 07(ప్రజాజ్యోతి):**



నిత్యావసర ధరల అదుపులో కేంద్ర రాష్ట్ర ఘోరంగా విఫలమయ్యాయని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అన్నారు. సోమవారం మండలంలోని నారాయణపురం గ్రామంలో గ్రామ శాఖ మహాసభ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు బంద్రు మల్లయ్య జండా ఆవిష్కరణ చేసారు. అనంతరం మహాసభకు పరిధి సత్తయ్య అధ్యక్షతన జరిగింది మహాసభను ఉద్దేశించి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విచ్చలవిడిగా పెట్రోల్ డీజిల్ ధరలు పెంచిందని పెరిగిన ధరల వల్ల సామాన్య ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడంతో నిత్యవసర వస్తువుల ధరలు కూడా పెరిగి ఆకాశాన్ని అంటాయని అన్నారు మంచి నూనె ధర ప్యాకెట్ 40 రూపాయలు పెరిగాయని పప్పులు ఉప్పులు ధరలుకూరగాయల ధరలు పెరిగి ప్రజలు కొనలేని స్థితిలో ఉన్నారని అన్నారు తిరిగే ధరను ప్రభుత్వాలు అదుపు చేయకుంటే పెంచిన వస్తువుల ధరలను పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మిన్నలాపురం ఎల్లయ్య,అన్న బోయిన రాజు, తాడెం రాములు, జంగిటి లక్ష్మణ్, జంగిటి సుధాకర్, జంగిటి బాలయ్య, జంగిటి లక్ష్మి, జంగిటి సరిత, జంగిటి నజియా, గొడుగు హేమలత,వేముల మంజుల, పాల్గొన్నారు, అనంతరం నూతన కార్యదర్శిగా కాన్రాజు పరశురాములను పార్టీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# బాధిత కుటుంబానికి టెస్కాబ్ చేర్మెన్ పరామర్శ.



**రాయపర్తి మండలం అక్టోబర్ 7 ప్రజా జ్యోతి :**

మండల కేంద్రానికి చెందిన ఆవుల కొమురయ్య తల్లి ఆవుల కేతమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆమె దశ దిన కర్మ కార్యక్రమంలోభాగంగా సోమవారం రాష్ట్ర టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పాల్గొని ఆమె చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట పిఏసిఎస్ చైర్మన్ రాజేష్ కన్నా,మండల యూత్ అధ్యక్షుడు ఎండి మహమూద్,రాయపర్తి టౌన్ అధ్యక్షులు మచ్చ రమేష్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి అఫ్రోజ్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోత్ శ్రీనివాస్ నాయక్, మండల నాయకులు రెంటాల గోవర్ధన్ రెడ్డి,ఎండి ఉస్మాన్, కుంట రమేష్, మందాటి సుదర్శన్ రెడ్డి,కోతి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.

**-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్.**



**రాయపర్తి, మండలం అక్టోబర్ 7 ప్రజా జ్యోతి :**

గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఎస్. డి.ఎఫ్ గ్రాంట్ నిధులతో మంజురైనా సీసీ రోడ్ల నిర్మాణ పనులను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో గ్రామాల అభివృద్ధికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.సీసీ రోడ్డు నిర్మాణ పనులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య,మండల నాయకులు రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఈరెడ్డి నర్సింహా రెడ్డి, ఇల్లందుల భగవాన్, మాదాటి సుదర్శన్ రెడ్డి, గుగులోత్ శ్రీనివాస్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# ఇండోర్ లో జర్నలిస్ట్ వర్క్ షాప్

- తెలంగాణ నుంచి హాజరైన తోకల అనిల్ కుమార్



అటామిక్ ఎనర్జీ అభివృద్ధి చేసిన వివిధ డిపార్ట్మెంట్లో చెందిన సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ ప్రజెంటేషన్ లతో పాటు జర్నలిస్టులను వివిధ లేబొరేటరీలకు తీసుకెళ్లి అక్కడ జరుగుతున్న ప్రయోగాత్మకమైన పరిశోధనలను వివరించారు. ఈ కార్యక్రమంలో చివరి రోజు ప్రతి జర్నలిస్టులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను అందజేశారు.

**వరంగల్ సిటీ, అక్టోబర్ 07(ప్రజాజ్యోతి) :** డిపార్ట్మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ ఆధ్వర్యంలో అక్టోబర్ 3, 4, 5 తేదీలలో నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్, ఇండియా (ఎన్.యు.జె.ఐ) సంయుక్త ఆధ్వర్యంలో ఇండోర్లోని రాజా రామన్న సెంటర్ ఫర్ అడ్వాన్స్డ్ టెక్నాలజీలో జర్నలిస్ట్ వర్క్షాప్ నిర్వహించబడింది. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 25 మంది జర్నలిస్టులు పాల్గొన్నారు. తెలంగాణా నుండి ఎన్ యు జె ఐ స్టేట్ యూనియన్ నెంబర్ తోకల అనిల్ కుమార్ పాల్గొన్నారు. వర్క్ షాప్ ను రాజా రామన్న సెంటర్ ఫర్ అడ్వాన్స్ డైరెక్టర్ డాక్టర్ ఉన్మేశ్ డి మల్షే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత ప్రభుత్వంలోని డిపార్ట్మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ యొక్క యూనిట్ లేజర్లు, పార్టికల్ యాక్సిలరేటర్లు సంబంధిత సాంకేతికతలకు సంబంధించిన అణు యేతర ఫ్రంట్ లైన్ పరిశోధన రంగాలలో ఆర్ అండ్ డి లో నిమగ్నమై ఈ కేంద్రం లేజర్లు ఆక్సిలరేటర్లు మరియు వాటి అప్లికేషన్లో పరిశోధన మరియు అభివృద్ధి కోసం ఒక ప్రధాన సంస్థగా వేగంగా అభివృద్ధి చెందిందన్నారు. ముఖ్యంగా ఆహారం మరియు వ్యవసాయం ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ మరియు పారిశ్రామిక రంగాలపై ద ృష్టి సారించామన్నారు. ఈ మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా

# రావణవధ ఏర్పాట్ల పరిశీలన



**తొర్రూరు, అక్టోబర్ 7 ( ప్రజా జ్యోతి ) :** దసరా ఉత్సవాల్లో భాగంగా ఓట్స్ ఆధ్వర్యంలో తొర్రూరు డివిజన్ కేంద్రంలోని యతి రాజారావు పార్కులో నిర్వహించే రవణ వద ఏర్పాట్లను సోమవారం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా టీపీసీసీ మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు దసరా పర్వదిన సందర్భంగా చెడుపై మంచి విజయం సాధించే సాంకేతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల సహకారంతో రావణ వద కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మామిడాల తిరుపతిరెడ్డి,గంజి విజయపాల్ రెడ్డి,నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,ఏఎంసీ మాజీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ నర్కూటి గజానంద్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు జలకం శ్రీనివాస్ గౌడ్, నాయకులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్,తూనం శ్రవణ్ కుమార్, హనుమాండ్ల నరేందర్ రెడ్డి,కిషన్ యాదవ్, దొంగరి శంకర్, ధర్మారపు మహేందర్, కృపాకర్ రాజు,బచ్చలి లక్ష్మణ్, మహబూబ్ రెడ్డి, వెంకన్న యాదవ్,బిజ్జల అనిల్, సురేందర్, ముద్దసాని సురేష్, అరవింద్,ఎనగందుల శ్రీనివాస్,రామ్మూర్తి, నడిగడ్డ మధు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సేవ చేయడం అభినందనీయం

- తహసిల్దార్ డీ సైదులు
- ఎస్సై బొలగాని సతీష్
- ఫాతిమా కేథిడ్రల్ చర్చి ఆధ్వర్యంలో సరుకులు పంపిణీ



**మరిపెడ,అక్టోబర్07 (ప్రజా జ్యోతి) :** కాజీపేట ఫాతిమా చర్చి కమిటీ ఆధ్వర్యంలో వరద బాధితులకు సరుకులు అందించడం అభినందనీయమని మరిపెడ తహసిల్దార్ డి సైదులు,ఎస్సై బొలగాని సతీష్ అన్నారు. ఫాతిమా నగర్ మాంట్ ఫోర్ట్ స్కూల్ దాత ృత్వంతో సోమవారం మరిపెడ మండలం సీతారాం తండా వరద బాధితులకు నిత్యావసర వస్తువుల కిట్స్ వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. 56 కుటుంబాలకు నిత్యవసర సరుకులు తోపాటు బట్టలు, వాటర్ బాటిల్ తదితర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 31న సెప్టెంబర్ 1,2 తారీకులలో కురిసిన భారీ వర్షాలకు సీతారాం తండా ప్రాంత ప్రజలు నీట మునిగిన విషయం మీ అందరికీ తెలిసిందే అన్నారు. ఈ వరద తీవ్రత తో ఈ ప్రాంత గిరిజనులు సర్వస్వం కోల్పోయి నష్టపోయారని అలాంటి వారి కోసం అనేక స్వఛ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి మానవతా హ ృదయంతో వారికి సేవ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ విస్తరణ అధికారి ధారావత్ సోమ్లా నాయక్,పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ మండల అధ్యక్షులు దొంతు లెనిన్,ఫాతిమా కేథిడ్రల్ చర్చ్ గురువు ఫాదర్ కాసు మర్రెడ్డి, అధ్యక్షులు బొక్కా దయాసాగర్,ప్రధాన కార్యదర్శి టీ డీ టామీ, కోశాధికారి అల్లం ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కాగా ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చన్న తండ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదులో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**దామెర, అక్టోబర్ 07, (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పాల్గొన్నారు. మండల కేంద్రంలో ప్రతి ఇంటికి వెళ్లి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ కి మద్దతుగా గ్రామాల్లో బిజెపి సభ్యత్వ నమోదు కు పెద్ద ఎత్తున ప్రజల నుండి మద్దతు లభిస్తున్నట్లు తెలిపాడు. కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వ విధి విధానాలు ప్రజలకు తెలియ పరుస్తూ, మోడీకి మద్దతుగా సభ్యత్వ నమోదు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరు బిజెపి సభ్యత్వ నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు గురిజాల శ్రీ రామ్ రెడ్డి, నియోజక వర్గ కన్వీనర్ మాదారపు రతన్ కుమార్, ఎక్కాలదేవి రమేష్, ఈదునూరి రాకేష్, బిళ్ళ రమణారెడ్డి పాల్గొన్నారు.

## నూతన మార్కెట్ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన పాత్రికేయులు.



**కేసముద్రం, అక్టోబర్ 07(ప్రజాజ్యోతి):** కేసముద్రం వ్యవసాయ మార్కెట్ నూతన చైర్మన్ గా బాధ్యతలను స్వీకరించిన గంట సంజీవ రెడ్డిని సోమవారం నాడు కేసముద్రం మండల పాత్రికేయులు మార్కెట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా గంట సంజీవ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే హెచ్ వన్ ఫోర్ ట్రీ యూనియన్ మండల అధ్యక్షులు ఎసల్ల సత్యనారాయణ, రవిచంద్ర, రవి,రేవంత్, జగన్,దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ఇన్స్పెక్టర్ల బదిలీలు

**వరంగల్ సిటీ, అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి):** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ముగ్గురు ఇన్స్పెక్టర్ల ను వివిధ పోలీస్ స్టేషన్లకు బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ నూతన సిఐ గా జె. వెంకటరత్నం, ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ నూతన సిఐ గా ఎం.ఏ షుకూర్ లను నియమించారు. మరియు హనుమకొండ ట్రాఫిక్ సిఐగా జి సీతా రెడ్డిని నియమించారు.

# పేదింటి సరస్వతి పుత్రికకు..లక్ష్మీ కటాక్షం లేకపాయే

-ఈ పేదింటి విద్యా కుసుమాన్ని ఆరిపోనియ్యకండి
-దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని తల్లిదండ్రుల విజ్ఞప్తి
-నీట్ లో మెరిసి..ఎంబిబిఎస్ సీటు సాధించిన సరిగోమ్ముల నిఖిల
-నిఖిలను, తల్లిదండ్రులను ఘనంగా సన్మానించిన జర్నలిస్టులు



**మొగుళ్లపల్లి అక్టోబర్ 07 ప్రజాజ్యోతి:**
పేదింటి సరస్వతి పుత్రికకు..లక్ష్మీ కటాక్షం లేకపోవడంతో..ఈ విద్యా కుసుమాన్ని ఆరిపోనీయకుండా..దాతలు ముందుకు వచ్చి ఆదుకొని కాబోయే డాక్టర్ అమ్మకు చేయూతనిచ్చి, మీ దీవెనలను అందించాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పిడిసిల్ల గ్రామానికి చెందిన సరిగోమ్ముల శోభారాణి-బాబు దంపతులకు 08 అక్టోబర్ 2004న జన్మించిన కుమార్తె నిఖిల చిన్నప్పటి నుంచే చదువులో రాణించేది. బహుజన కుటుంబంలో జన్మించిన నిఖిల తల్లిదండ్రులు వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ జీవనాన్ని కొనసాగించేవారు. వారి కుమార్తె చదువులో రాణిస్తుండడంతో ఎలాగైనా ఉన్నత చదువులు చదివించాలనే పట్టుదలతో తల్లిదండ్రులిద్దరూ ఎండనక, వాననక కూలీ పనులు చేసుకుంటూ నిఖిలను చదివించారు. ఈ క్రమంలో నిఖిల 1వ తరగతి నుండి 4వ తరగతి వరకు సిఎస్ఐ మొగుళ్ళపల్లిలో, 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల చిట్యాలలో, ఇంటర్మీడియట్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల హసన్ పర్తిలో, ఆ తర్వాత నీట్ పరీక్ష రాసి ఆల్ ఇండియాలో 2లక్షల 20వేల 544వ ర్యాంక్ సాధించి వనపర్తిలో ఎంబీబీఎస్ సీటు పొంది..పుట్టిన ఊరికి..కన్న తల్లిదండ్రులకు..విద్య నేర్పిన గురువులకు పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చింది. కాగా ఈ సరస్వతీ పుత్రికకు లక్ష్మీ కటాక్షం లేకపోవడంతో..ఎంబిబిఎస్ చదవడానికి ఆర్థిక స్తోమత సరిపోకపోవడంతో ఈ పేదింటి విద్యా కుసుమాన్ని ఆరిపోనియ్యకుండా ఆదుకోవడానికి దాతలు ముందుకు వచ్చి 9704970626 అనే ఫోన్ నెంబర్ కు ఫోన్ పే చేయగలరని తల్లిదండ్రులు, గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే ఈ సందరరేగా ఎంబిబిఎస్ సీట్ సాధించిన నిఖిలను టిడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్ట్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల మహేందర్ గౌడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దుర్గం సురేష్ గౌడ్, టీడబ్ల్యూజెఎఫ్ జర్నలిస్టు సంఘం మండల అధ్యక్షుడు నిమ్మల భద్రయ్య, ప్రెస్ క్లబ్ మండల ప్రధాన కార్యదర్శి మంగళపల్లి శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ కట్కూరి ఐలయ్య, టిడబ్ల్యూజెఎఫ్ జర్నలిస్టు సంఘం నాయకుడు రమేష్ తదితరులున్నారు.

# అందరిని విద్యావంతులు చేయాలనే దృక్పథంతో పనిచేసిన గొప్ప మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే



- విగ్రహాన్ని ఆవిష్కరించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు



**పర్వతగిరి, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి) :**
పర్వతగిరి మండలం, చింత నెక్కొండ గ్రామంలో హితకారిణి సేవ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, విగ్రహ దాత ఘటిక మల్లయ్య ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి రావుబాపూలే విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు హాజరై విగ్రహ ఆవిష్కరణ చేశారు. సందరరేగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, ఆ మహనీయుని విగ్రహాన్ని నా చేతుల మీద ఆవిష్కరించుకోవడం నేను చాలా ధన్యుణి?గా భావిస్తున్న అన్నారు.వారు తన జీవిత మొత్తాన్ని కూడా వారు వారి యొక్క సతీమణి ఇద్దరు కూడా జాతికి అంకితం చేశారు. వారిని వెలుగులోకి తెచ్చింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. ఒకసారి మీరందరూ గుర్తుంచుకోవాలి ఎందుకంటే వారి జీవిత చరిత్రలు రాసుకున్నారు నాకు ఇన్స్పిరేషన్ నాకు ప్రధాన దాత వారి యొక్క జీవిత చరిత్ర చదివినంక పూలే యొక్క ఆశయాలతో నేను కూడా ముందుకు వెళుతున్నాను అన్నారు. ఆయన జీవిత చరిత్ర రాసుకున్నారు అంత మంచి గొప్ప మహనీయులు ఎన్నో అవమానాలు భార్యాభర్తలు ఇద్దరు కూడా ఎన్నో అవమానాలు ఎదిరించి బడుగు బలహీన వర్గాలకు ఆశ జ్యోతిగా ఉండి అందరిని విద్యావంతులు చేయాలని ద ృక్పథంతో పనిచేసిన గొప్ప మహనీయుడు,సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు సంఘ సేవకుడు జ్యోతిరావు పూలె అని కొనియాడారు. ఈ ప్రపంచానికే కాదు బ్రిటిష్ పాలనకు కూడా ఎదిరించి చదువు కోసం కొట్లాడిన గొప్ప వ్యక్తి ఒక భారతీయ సామాజిక కార్యకర్త, వ్యాపారవేత్త, కుల వ్యతిరేక సంఘాలకు సంస్కరించిన గొప్ప మహనీయుడు వారు అతని కోసం మనం ఎంత చెప్పుకుంటుపోయినా తక్కువేనని అలాంటి మహనీయుని విగ్రహాన్ని మన చేతుల మీద ఆవిష్కరించడం నాకు ఆనందంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో హితకారిణి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గట్టిక మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, జిల్లా పార్టీ అధ్యక్షులు అనిల్ రావు, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహాశక్తి ఆలయం కరీంనగర్ అమ్మవారిని దర్శించుకున్న డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి



**సంగెం,అక్టోబర్07(ప్రజాజ్యోతి):**
శ్రీ మహాశక్తి ఆలయం కరీంనగర్ అమ్మవారిని దర్శించుకొని ఆ తల్లి ఆశీస్సులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి తీసుకున్నారు.అనంతరం అమ్మవారి దీక్షలో ఉన్న కేంద్ర హెూంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి మొలుగురి శ్రీనివాస్ (ఛౌకీధార్), కాసగాని రాజ్ కుమార్, సింగవేన భరత్ బత్తుల సుమంత్ గణేష్,తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆత్మీయ పరామర్శ



**మొగుళ్లపల్లి అక్టోబర్ 07 ప్రజాజ్యోతి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఎల్లారెడ్డి పల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన మ్యాకల ఎల్లమ్మ (75), ఈరోజు అనారోగ్యంతో మ ృతి చెందిన వనపర్తి లచ్చమ్మ (80) ల కుటుంబాలను పిడిసిల్ల మాజీ ఎంపీటీసీ దండ వెంకటేశ్వర రెడ్డి ఆత్మీయంగా పరామర్శించారు. ఈరోజు మరణించిన వనపర్తి లచ్చమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా మ్యాకల ఎల్లమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మ ృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి..తమకు అండగా ఉంటానని హామీనిచ్చారు. ఈ సందరరేగా మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారికి స్వర్గలోక ప్రాప్తిరస్తు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగారెడ్డి, కూస సుమన్, చర్లపల్లి శ్రీధర్, కత్తుల నాగరాజు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ వారి ఆధ్వర్యంలో నేడే మెగా జాబ్ మేళా

**గంగారం అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి) :**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏ.బి ఫంక్షన్ హాల్ నందు పోలీస్ వారి ఆధ్వర్యంలో ఈనెల 8వ మంగళవారం నిర్వహించే మెగా జాబ్ మేళా నందు అన్ని గ్రామాల నుండి ప్రతి ఒక్క నిరుద్యోగ యువత పాల్గొని తమ విద్యార్హత మరియు స్కిల్స్ కు తగిన ఉద్యోగాలు లభించును.40 కంపెనీలకు సంబంధించిన 2000 ఉద్యోగాలు కనీస వేతనం 12000 నుండి ప్రారంభంతో లభించును ఉదయం గంగారం మండల కేంద్రము నుండి మహబూబాబాద్ కు వెళ్ళుటకు రవాణా సదుపాయం కలదు.ఈ యొక్క మెగా జాబ్ మేలాలో పాల్గొనేందుకు స్వయంగా మీరు మీ యొక్క మొబైల్లో ఈ క్రింది గూగుల్ ఫామ్ నింపడం ద్వారా మీ యొక్క రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు. ఈ ఒక్క అవకాశాన్ని నిరుద్యోగ యువత వినియోగించుకోవాలని ఎస్సై రవికుమార్ కోరారు.

## కేంద్ర మంత్రి నీ కలిసిన పృథ్విరాజ్ గౌడ్



భీమదేవరపల్లి అక్టోబర్ 7 ప్రజా జ్యోతి :

కేంద్ర హోం శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు బీజేపీ భీమదేవరపల్లి మండల అధ్యక్షులు పైడిపెల్లి ప ృథ్విరాజ్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలువడం జరిగింది. ఈ సందర్భంగా సంజయ్ భీమదేవరపల్లి మండలం లో భారతీయ జనతా పార్టీ సభ్యత్వాల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు భీమదేవరపల్లి మండలం లో ఎంతో మంది నమ్మక ద్రోహం చేసినా మొక్కవోని ధైర్యంతో పనిచేశావని , మండల ప్రజల కోసం ఎప్పటికి అప్పుడు పోరాటాలు చేస్తూ నిత్యం ప్రజలల్లో మమేకం కావాలని ఎప్పటికప్పుడు ప్రజా వ్యతిరేక నిర?యాలను ఎండకట్టాలని దిశ నిర్దేశం చేసారు. తదనంతరం ప ృథ్విరాజ్ ని శాలువా తో సన్మానం చెయ్యడం జరిగింది. తరువాత పైడిపెల్లి ప ృథ్విరాజ్ మాట్లాడుతూ కేంద్రమంత్రి బండి సంజయ్ సూర్తే తో ఇంకా ముందుకు వెళ్లి ప్రజలకు ఏ సమస్య ఉన్నా దగ్గరుండి పోరాడి పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నరు అయన తో పాటు మండల ప్రధానకార్యదర్శి శ్రీరామోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహా చండీదేవి అలంకరణలో అమ్మవారు.



జనగామ జిల్లా అక్టోబర్ 07(ప్రజా జ్యోతి ):-

స్థానిక అభయాంజనేయ స్వామి దేవాలయం గిర్నిగడ్డ ప్రాంతంలో, శ్రీదేవి శరన్నవరాత్రు ఉత్సవాలు ఆరవ వార్షికోత్సవ సందరరేగా, జై శ్రీరామ్ యూత్ అసోసియేషన్ వారిచే కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నేడు శ్రీ దుర్గా అమ్మవారు శ్రీ మహా చండీదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. శ్రీ దుర్గా అమ్మవారి కి మహిళా భక్తులు పసుపు, కుంకుమ, అక్షంతలతో పూజా కార్యక్రమం నిర్వహించిన అనంతరం, అమ్మవారి నైవేద్యం భక్తులకు ప్రసాదంగా ఇవ్వడం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో పూజారి చంద్రశేఖర శర్మ మరియు స్థానిక జై శ్రీరామ్ యూత్ అసోసియేషన్ సభ్యులు శివరాజ్ యాదవ్, బింగి రమేష్, సందీప్, అరుణ్, సంతోష్,నా రం శ్రీధర్, వినయ్ క ృష?, మచ్చ రాజు, సంతోష్ కుమార్ మరియు స్థానిక గిన్ని గడ్డ మహిళా మణులు తదితరులు పాల్గొన్నారు.

# తండా దర్శన్ కార్యక్రమాలు చేసి మేధావులను తండాకు రప్పించండి

- జాదవ్ రమేష్ నాయక్ లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త
- గోరుర్ గోర్ వట్ కోసం మేధావులను పూర్తిగా నిమగ్నం చేయాలి
- జాదవ్ రమేష్ నాయక్ రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త



మరిపెడ,అక్టోబర్07 (ప్రజా జ్యోతి) :


వివిధ రంగాలలో పనిచేస్తూ జాతి పేరు మీద పెద్దపెద్ద హోదాలలో ఉన్న మేధావులను ఉద్యోగులను విద్యావంతులను పారిశ్రామికవేత్తలను తండాలకు ముఖ్య అతిథులుగా పిలిచి వారి చేత సమకాలీన ప్రపంచ స్థాయి జాతీయస్థాయి రాష్ట్రస్థాయి లలో వస్తున్న మార్పుల గురించి సెమినార్లను నిర్వహించాల్సిందిగా లంబాడీల ఐక్య వేదిక నాయకులకు పిలిపు లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త యాదవ్ రమేష్ నాయక్ ఒక పర్కటనలో తెలియజేశారు. అందులో భాగంగా గత ఎనిమిది సంవత్సరాల నుంచి అనగా 2017 నుండి లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర మొత్తం మీద తండా దర్శన్ కార్యక్రమాలు చేస్తూ సద్గురు సేవాలాల్ మహారాజ్ చెప్పిన గోరూర్ గోర్ వట్ ఆవశ్యకతను తండ తండాలకు చేరుస్తున్న లంబాడీల ఐక్య వేదిక సైనికులకు ధన్యవాదాలు తెలిపారు. ఇక్కడ మనం పూలే గారు చెప్పిన మాటలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది విద్యా లేక వివేకం లేదు వివేకం లేక నీతి లేదు నీతి లేక పురోగతి లేదు పురోగతిలేక మన వారు అధోగతి పాలయ్యారు వీటన్నిటికీ కారణం విద్య లేకపోవడం ఈ విద్యను మన సమాజం నుంచి దూరం చేసిన వారు ఎవరో మనకు తెలిసినదే కానీ పూలే అంబేద్కర్ గారి కష్టాల ఫలితంగా మన సమాజం ఈరోజు విద్యను అభ్యసించే స్థాయికి ఎదగడం జరిగింది కానీ విద్యా కేవలం ఉద్యోగం కోసం మాత్రమే ఆ ఉద్యోగం ద్వారా వచ్చే పురోగతి కోసం మాత్రమే అని మనవాళ్లు భావించి ఏదైతే ఈ విద్య ద్వారా వివేకం పొంది మన సమాజాన్ని జ్ఞాన సమాజంగా మార్చి ఆ సద్గురు సేవాలాల్ మహారాజ్ చెప్పిన గోరూర్ గోర్ వట్ కోసం పని చేయాల్సిన మనము ఈరోజు ఆ యొక్క మాటలను పక్కనపెట్టి ఆధిపత్య వర్గాల పార్టీల దగ్గర టికెట్ల కోసం వారు విధించే చిల్లర కోసం జాతిని తాకట్టు పెడతా ఉన్నారు కానీ మిత్రులారా ఇప్పటికైనా మనము సద్గురు సేవాలాల్ మహారాజ్ చెప్పిన గోరుర్ గోర్ వట్ కోసం జాతిని రాజకీయ చైతన్యం చేయాల్సిన అవసరం ఉంది అని తెలియజేశారు. ఈ రాజకీయ చైతన్యం చేసే క్రమంలో మనకు ఈ ఆధిపత్య వర్గాల పార్టీల యొక్క చెంచాలు అలాగే రాజకీయ నిరుద్యోగులు మనకు ఎదురవుతూ ఉంటారు కావున మనము ఈ జాతిని సంసిద్ధం చేసే సమయంలో వారితో అప్రమత్తంగా ఉండి సద్గురు సేవాలాల్ మహారాజ్ కలలు కన్నా గోరుర్ గోర్ వట్ అవశ్యకతను మనము మన సమాజం కు తెలియజేయాల్సిన అవసరం ఉంది. ఒక రాజకీయ శక్తిగా మారానంతవరకు మనము అడుక్కునే పరిస్థితుల్లోనే ఉంటాం అనే విషయాన్ని మీరు గమనించాల్సిన అవసరం ఉంది ఇవాళ ఈ తెలంగాణ ప్రభుత్వంలో ఉన్న ఎమ్మెల్యేలు గత పది సంవత్సరాల నుంచి కూడా పనిచేసిన ఎమ్మెల్యేలు సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవుల జాబితాలో చేర్చడంలో విఫలమయ్యారన్న విషయాన్ని మనము గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది అలాగే దానితోపాటుగా తీజ్ పండుగకు అలాగే శీతల పండుగకు గవర్నమెంట్ సెలవు దినాలు ప్రకటించాలని ఎప్పటినుంచో మనము డిమాండ్ చేస్తా ఉన్నాం కానీ వారికి ఇదేమీ పట్టడం లేదు అలాగే మొన్న మహారాష్ట్రలో గోర మాటి ల యొక్క అస్తిత్వంకు నిదర్శనంగా అక్కడి ప్రభుత్వం నంగార భవన్ ను ప్రారంభించడం జరిగింది ఆ విధంగా ఈ తెలంగాణ రాష్ట్రంలో దీక్ష భూమి అయిన కొత్తపల్లి ప్రేమ్ సింగ్ మహారాజు గారి దివ్య క్షేత్రాన్ని అభివ ృద్ధి చేయాల్సిందిగా లంబాడీల ఐక్యవేదిక నుంచి ఎప్పటి నుండో డిమాండ్ చేస్తా ఉన్నాము అటువంటి విషయాలు తండా దర్శన్ కార్యక్రమాలలో మనము చర్చించాల్సిందిగా కోరుతున్నాం అని అన్నారు. అలాగే తండా దర్శన్ కార్యక్రమాలలో గోర్ ధాం ల యొక్క ఆవశ్యకతను అందులో సద్గురు సేవాలాల్ మహారాజ్ సద్గురు హతిరామ్ మహారాజ్ అలాగే రామారావు మహారాజ్ మరియు సప్త భవాని మాతల గుడులు కట్టి మా యొక్క సంస్కృతిని ఈ ప్రభుత్వం కాపాడాలని లంబాడీల ఐక్య వేదిక ద్వారా డిమాండ్ చేయాల్సిన అవసరం ఉందనీ తెలియ చేస్తున్నాము అని అన్నారు.


# రెండు లక్షల రుణమాఫీ తెచ్చిన తంటా...

-రుణమాఫీ కాలేదని అధికారులను అడిగితే "సంబంధం లేని మనిషి తన ఇంటి సభ్యులలో చేరినట్లు పత్రం అందజేశారని" బాధితుడు ఆవేదన....

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 06(ప్రజాజ్యోతి) :

వార్తల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం, గొల్లచర్ల గ్రామంలోని కొత్త దుబ్బ తండా వాసి అయిన ధరావత్ బాలాజీ తండ్రి భిక్యా కు రుణ మాఫీ జరగలేదు. పాస్ బుక్ నెంబర్ T25040021590 ఖాతా నం 60180 సర్వేనెంబర్ 112/L/1/1 లో .30 గుంటలు,112/D/1/1 లో 1.00 ఎకరా, 112/P3 లో .06 గుంటలు మొత్తం 1.36 గుంటలు కలదు. అతని ఖాతా బుక్ పై 1,92000/- రుణం ఉంది. రుణం 2 లక్షల లోపే ఉండడంతో రుణమాఫీ ఎందుకు జరగలేదో ఆరా తీయగా వారికి సంబంధం లేని గుమూడూర్ కు చెందిన బాణోత్ జ్యోతి అనే పేరు వారి కుటుంబ సభ్యుల జాబితాలో జత కావడం వలన రుణ మాఫీ జరగలేదని సంబంధిత అధికారులు తెలియజేశారు. అసలు ఆమె ఎవరో ఏమిటో తనకు తెలియదని బాధితుడు వాపోయాడు. చివరికి అధికారులతో పోట్లాడలేక వారి ఇంటి సభ్యుల వివరాలతో నోటరీ కూడా చేయించి సంబంధిత అధికారులకు సమర్పించిన లాభం లేకపోయేసరికి చివరకు గ్రీవెన్స్ వేదికగా తన గోడును కలెక్టర్ కు విన్నవించుకున్నాడు. కొత్త ప్రభుత్వం రుణమాఫీ చేస్తామంటూ ఇంటి సభ్యుల వివరాలను మార్చడం ఏమిటో అర్థంకావడం లేదని బాధితుడు తన బాధను వెలగక్కాడు.




I. రైతు వివరములు :
రైతు పేరు (శ్రీ/శ్రీమతి) DARAVATH BALAJI
ఆధార్ సంఖ్య xxxx-xxxx-7174
ఫ్యామిలీ ఐడి 3767-464
II. కుటుంబం యొక్క రుణ వివరములు :
1 DARAVATH BALAJI Male xxxx-xxxx-7174
2 BANOTH JOYTHI Female xxxx-xxxx-8710

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం తగదు

**– బల్దియా కమీషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**

**వరంగల్ సిటీ, అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి):**

ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం తగదని బల్దియా కమీషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమీషనర్ పాల్గొని ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ శానిటేషన్ ఇంజనీరింగ్ విభాగాల్లో గ్రీవెన్స్ పెండింగ్ అధిక సంఖ్యలో ఉన్నాయని వచ్చే గ్రీవెన్స్ లోగా 80% దరఖాస్తులు పరిష్కారం కావాలని కమీషనర్ అన్నారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్ 17, హెల్త్%ఽ% సానిటేషన్ 09, ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ) 08, టౌన్ ప్లానింగ్ 33, ఎలక్ట్రికల్ 01, హార్టికల్చర్ 02 మొత్తం 70



ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్ఈ లు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, సిఎంహెచ్ఓ డా. రాజారెడ్డి, బయాలజిస్ట్ మాధవరెడ్డి, హెచ్ఓ రమేష్, డిఎఫ్ఓ శంకర్ లింగం, టిపిఆర్ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్, ఇన్చార్జి సిపి రవీంద్ర, డిప్యూటీ కమిషనర్ లు కృష్? రెడ్డి, ప్రసన్న రాణి, ఎంహెచ్ఓ డా.రాజేష్, టిఓ బిర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

# తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ ను పరామర్శించిన మంత్రి సీతక్క

**–వట్టం సమ్మక్క కు నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**కొత్తగూడ అక్టోబర్ 7(ప్రజాజ్యోతి) :**

ములుగు అసెంబ్లీ మహబూబాబాద్ జిల్లా స్థానిక కొత్తగూడం మండల కేంద్రం గోపాలపురం లో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ వారి మాత ౄమూర్తి ఇటీవలే అనారోగ్యంతో స్వర్గస్తులైనారు నేడు వారి దశదినకర్మ కార్యక్రమంలో భాగంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతిని తెలిపి అమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మంత్రి డాక్టర్ సీతక్క.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, జాడి వెంకటేశ్వర్లు గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, భానోత్ రూప్సింగ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి,లావణ్య వెంకన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, బిట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, కాడ పైన జంపయ్య ఎక్స్ వైస్ ఎంపీపీ కొత్తగూడ,మల్లెల రణధీర్ మాజీ సర్పంచ్ కొత్తగూడ, ఇర్ప రాజేశ్వర్ మాజీ సర్పంచ్, గుమ్మడి సమ్మయ్య కొత్తగూడా టౌన్ అధ్యక్షులువెలుదండి వేణు కొత్తగూడ టౌన్ ఉపాధ్యక్షులు, హలవత్ సాలుకి సురేష్ ఎక్స్ ఎంపిటిసి, బొల్లు రమేష్ నర్సంపేట వ్యవసాయ



మార్కెట్ డైరెక్టర్, సోలం వెంకన్న మండల నాయకులు, సంఘీ సంపత్ మండల నాయకులు, వజ్జ వెంకటలక్ష్మి సురేందర్ ఎక్స్ సర్పంచ్,శతకోటి మల్లేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బుర్కా పుష్పలత నరేందర్ ఎక్స్ ఎంపిటిసి కొత్తగూడ 2,బోయినేని ప్రశాంత్ రెడ్డి యువజన సంఘం అధ్యక్షులు,సోమల ప్రశాంత్ యాదవ్ యువజన సంఘం జిల్లా నాయకులు, వల్లెపు రంజిత్ ఓబీసీ జిల్లా నాయకులు, వజ్జ నాని శిరబోయిన సాయికుమార్ , పాఖాళ యాకస్వామి, గుంటుక శ్రీను, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ ని పరిశీలించిన, ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి



**శాయంపేట,అక్టోబర్ 7 ప్రజా జ్యోతి :**

పరకాల ఏఎంసి నూతన చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి సోమవారం శాయంపేట మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ని పరిశీలించారు. మార్కెట్ యార్డ్ ని ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్ మార్కెట్ యార్డ్ యొక్క పరిసరాలని, మార్కెట్ యార్డు యొక్క లోపల విభాగాలను పరిశీలిస్తూ, చైర్మన్ కి వివరించారు. వీరితోపాటు ఏఎంసీ డైరెక్టర్లు, వైద్యుల వెంకట్ రాజిరెడ్డి, శానం కుమారస్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుబాసి కృష్?మూర్తి, మారపల్లి బాబు, మారపెల్లి కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదానం.

**–మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సీఐ హరికృష్ణ**

**హనుమకొండ జిల్లా కమలాపూర్ అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి) :**

కమలాపూర్ మండల కేంద్రంలోని శ్రీ కనకదుర్గ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదానాన్ని చేపట్టారు. మండల కేంద్రంలోని ప్రజలు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని మహాదానాన్ని స్వీకరించడం జరిగిందని అమ్మలగన్న అమ్మ మూలపుటమ్మ దుర్గామాత దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ఐదో రోజున కమిటీ సభ్యులు మహా అన్నదాన, ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కమిటీ సభ్యులు వివరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమలాపూర్ సీఐ హరికృష? హాజరై భక్తులకు అన్న వితరణ చేసి, అనంతరం అమ్మవారి దర్శనం చేసుకొని కృప కటాక్షాలు ఆశీస్సులు పొందాడు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు డా.. మౌటం కుమారస్వామి కనకదుర్గ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జంగిలి రాజేష్, ఉపాధ్యక్షులు జంగిలి రాకేష్, కార్యదర్శి గంధ సిరి అనిల్,మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జనగామలో ఇద్దరు నకిలీ పోలీసులు అరెస్టు




**జనగామ జిల్లా అక్టోబర్ 07(ప్రజాజ్యోతి):–**

జనగామ జిల్లా కేంద్రంలోని యశ్వంతపూర్ వాగు వద్ద రాత్రి సమయంలో క్రైమ్ బ్రాంచ్ పోలీసులమని బెదిరించిన సంఘటన చోటు చేసుకున్నది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జనగామ ఏ సి పి కొండం పార్థసారథి మాట్లాడుతూ దేవరుప్పుల మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన బట్ట నితిన్ అనే వ్యక్తి తన స్నేహితుని చెల్లెలు ఫంక్షన్ కి హాజరై తిరిగి వస్తున్న క్రమములో యశ్వంతపూర్ వాగువద్ద అదే గ్రామానికి గ్రామానికి చెందిన కాముని వినయ్ యామంకి మధు అనే వ్యక్తులు వారిని క్రైమ్ బ్రాంచ్ పోలీసులమని భయభ్రాంతులకు గురి చేసి వారి నుండి 500 రూపాయల నగదు 800 రూపాయల ఫోన్ పే వసూలు చేశారు. బాధితులు పోలీసులను ఆశ్రయించడంతో వెంటనే వారిని అరెస్టు చేసి రిమాండు కు పంపించడం జరిగింది.ఇలాంటి కార్యక్రమాలు ఎవ్వరైనా పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమములో సీఐ దామోదర్ రెడ్డి, ఎస్ఐ రాజేష్ కుమార్ పాల్గొన్నారు.

# బిజెపి నమోదుపై సమీక్ష సమావేశం



**వరంగల్ సిటీ, అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి):**

జిల్లా భారతీయ జనతా పార్టీ పదాధికారులు, సభ్యత్వ నమోదు ప్రముఖ్ లతో కలిసి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి నగరంలోని హంటర్ రోడ్ సత్యం కన్వెన్షన్ హాల్ లో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అలాగే ఇప్పటివరకు జరిగిన సభ్యత్వాలు, జిల్లాలో జరగాల్సిన సభ్యత్వ నమోదుపై కార్యాచరణ గురించి చర్చించారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, సభ్యత్వ జిల్లా ప్రముఖ్ కుసుమ సతీష్, విశేష్ సంపర్క్ అభియాన్ ప్రముఖ్ రత్నం సతీష్ షా, సంయుక్త మోర్చాల ఇంచార్జీ వన్నాల వెంకటరమణ, సహ ప్రముఖ్ కాసు శిల్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరీశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకుల రఘునారెడ్డి మరియు జిల్లా పదాధికారులు పాల్గొన్నారు.

# మహిళల అందరికి బతుకమ్మ చీరలు అందించాలి.

-మాజీ వైస్ ఎంపీపీ కె.శ్రీనివాస్




గార్ల,అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి) :

గార్ల మండలంలోని ప్రతీ మహిళలకు,యువతులకు డ్వాక్రా గ్రూపుతో సంబంధం లేకుండా బతుకమ్మ చీరలు అందించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు మాజీ వైస్ ఎంపీపీ కట్టే బోయిన శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగ పూట మహిళలను కించ పరిచే విధంగా రాష్ట ప్రభుత్వం తీసుకున్న నిర?యాన్ని తప్పు పట్టారు. ప్రభుత్వం బతుకమ్మ పండుగ సందర్భంగా అందిస్తున్న చీరల లో నాణ్యత లేదని, ఇచ్చే నాసిరకం చీరలను కూడా డ్వాక్రా గ్రూపులో ఉన్న మహిళలకు మాత్రమే ఇవ్వడం ఇతర మహిళల్ని అవమాన పరచడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రభుత్వ నిర?యాన్ని వెనక్కు తీసుకుని, ప్రతీ మహిళకు, యువతులకు నాణ్యమైన చీరెలు అందించాలని డిమాండ్ చేశారు..

## తాసిల్దార్ రవీందర్ కు శుభాకాంక్షలు తెలిపిన పోరెడ్డి మల్లారెడ్డి



లింగాల గణపురం, అక్టోబర్, 07 (ప్రజాజ్యోతి):-

నూతనంగా తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన రవీందర్ ను కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దీప్తి గ్రూప్ ఆఫ్ చైర్మన్ పోరెడ్డి మల్లారెడ్డి , మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిట్ల బాబు, సాదం విజయ మనోహర్, నేలపోగుల మాజీ ఎంపీటీసీ గుగ్గిళ్ళ నర్సయ్య, మంతపురం ఉపేందర్ , బర్ల కుమార్ ,అస్లాం కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయి నుండే బీసీ ఉద్యమం ఉదృతం చేస్తాం..!!

– మాజీ "కూడా" చైర్మన్, నూతన "బీసీ" జేఏసీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్

శాయంపేట, అక్టోబర్7 ప్రజా జ్యోతి :

గ్రామస్థాయి నుండి "బీసీ" ఉద్యమాన్ని ఉధ ృతం చేస్తామని మాజీ కూడా చైర్మన్, నూతన "బీసీ" జేఏసీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ అన్నారు.

"మాస్టర్ జీ "కాలేజీలో బీసీ ధూందాం సన్నాహక సమావేశం నిర్వహించారు. 14 మండలాల నుంచి హాజరైన ప్రతినిధులు బీసీ జేఏసీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన సుందర్ రాజ్ యాదవ్ ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి బస్వరాజు సారయ్య పాల్గొని రాజ్యాధికారం కోసం, సామాజిక న్యాయం కోసం బీసీలంతా ఏకతాటిపైకి రావాలని అన్నారు. మాస్టర్ జీ కాలేజీ కాన్ఫరేన్స్ హాల్‌లో బీసీ జేఏసీ కన్వీనర్, కుడా మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్ అధ్యక్షతన బీసీ ధూందాం సన్నాహాక సమావేశం నిర్వహించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ.. బీసీలంతా ఏకతాటిపైకి రాజ్యాధికారం దిశగా పోరాటాలు చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అగ్రవరా?లు బీసీలను కులాలుగా చీల్చి వారి పిఠాలు కదలకుండా చూసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలు ఏమైతే వారి పీఠం కదిలే అవకాశం ఉందని, మనల్ని ఏకం కాకుండా విచ్ఛిన్న రాజకీయాలు, తాయిలాలు ఇస్తూ మనల్ని ఏకం కాకుండా అడ్డుకుంటున్నారని, ఇప్పటికైనా వారి కుట్రలను అర్థం చేసుకోని బీసీలు ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. బీసీలకు రాజ్యాధికారం కావాలంటే బీసీ జనగణన ఒక్కటే పరిష్కార మర్గామని సూచించారు. బీసీ కులాలన్నీ రిజర్వేషన్ల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుంచే బీసీ ఉద్యమం బలోపేతం చేయాలని

బీసీ జేఏసీ చైర్మన్, మాజీ కుడా చైర్మన్ సుందరాజ్ యాదవ్ అన్నారు. వారు మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ఈడబ్ల్యూఎస్ వారికి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలవుతున్నాయని అన్నారు. దేశ వ్యాప్తంగా బీసీ కులగణన చేయాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లను సాధించాలంటే గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో బీసీ సంఘాలన్నీ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని చెప్పారు. బీసీ ఉద్యమం బలపడాలంటే ముందుగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై ద్రుష్టి సారించాలని అన్నారు. ఆ ఎన్నికల్లో వార్డు మెంబర్ నుంచి సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జెడ్పీటీసీ వరకు అన్నీ బీసీలే కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆ దిశగా మనం పనిచేస్తే కచ్చితంగా బీసీల రాజ్యాధికారం సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆగ్రవరా?ల పునాధులు గ్రామాల్లోని వాడల్లోనే ఉన్నాయని, వాటిని అక్కడి నుంచే పెకిలించే పని మొదలు పెట్టాలని, ఆ దిశగా బీసీలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. మాజీ ఓఎస్ డీ, ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ మాట్లాడుతూ..బీసీ ఉద్యమం పోరాటాల ఖిల్లా ఓరుగల్లు నుంచే ప్రారంభిద్దామని, తెగించి కొట్లాడుదామన్నారు. ఓరుగల్లు కేంద్రంగా




బీసీ ఉద్యమం మొదలైందని, దీన్ని ఉధ ృతం చేస్తామన్నారు. బీసీల కోసం బీపీ మండల్, కేంద్ర మాజీ మంత్రి శివశంకర్ పాత్రను మరువలేమని కొనియాడారు. పార్టీలకతీతంగా బీసీ ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేయాలని ప్రముఖ వైద్యులు, డాక్టర్ కాళీప్రసాద్ తెలిపారు. దేశ వ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మేం ఎంతా.. మాకు అంతా.. అనే విధంగా మన వాటా మనకు దక్కేంత వరకు పోరాటం చేయాలని, ఏదైనా పోరాడితే సాధ్యమవుతుంది తప్పా అడుక్కుంటే రాదన్నారు. ఇప్పటికైనా బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేయాలన్నారు. బీసీల రాజ్యాధికారం కోసం ప్రతీ బీసీ కంకణం కట్టుకోవాలని అప్పుడే మనం అనుకున్న లక్ష్యం నెరవేరుతుందన్నారు. బీసీ జేఏసీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన సుందర్ రాజ్ యాదవ్‌బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేయడంతో పాటు, రాజ్యాధికారం దిశగా తీసుకెళ్లేందుకు రంగం సిద్ధమవుతోందని అందులో భాగంగానే జిల్లా బీసీ జేఏసీ రూపుదిద్దుకుంటోందని సోమవారం జరిగిన బీసీ జేఏసీ ధూందాం కార్యక్రమంలో బీసీ జేఏసీ చైర్మన్ గా సుందర్ రాజ్ యాదవ్ ని 14 మండలాల నుంచి ప్రతినిధులు ఏకగ్రీవం ఎన్నుకున్నారు. కో కన్వీనర్లుగా వంగ రవి, వేల్పుల సారంగపాణి, చీకటి ఆనంద్, సత్యనారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 42 మందిని జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నకున్నారు. బీసీ ఉద్యమాన్ని మరింత ఉద ృతం చేయడంతో పాటు గ్రామాలలో బీసీలను ఐక్యం చేస్తూ గ్రామ కమిటీలు, మండల కమిటీల పునఃనిర్మాణం కూడా చేయనున్నట్లు నూతన చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ ప్రకటించారు. రానున్న స్థానిక సంస్థలే గీటురాయిగా పని చేస్తామని తెలిపారు. ఆ ఎన్నికల్లో బీసీల సత్తా ఏంటో చూపిస్తామన్నారు. దానికి అనుగుణంగా బీసీలంతా ఏకతాటిపైకి రావాలని, తమ కమిటీకీ అన్ని విధాల సహాయ సహకరాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో వేణు మాధవ్ గౌడ్, పులి రజినీ కాంత్, నరెడ్ల శ్రీధర్, మునిగాల సమ్మయ్య, కావటి స్వామీ, ఆకారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దహన సంస్కరణలకు ఆర్థిక సహాయం

– ఆర్థిక సాయం అందజేసిన తెలంగాణ రాజ్యాధికార ఐక్య సమితి అధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ (బుల్లెట్).

హనుమకొండ జిల్లా కమలాపూర్ అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి ):

కమలాపూర్ మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ నగర్ కు చెందిన ఎల్తురి పోశయ్య అనారోగ్యంతో మరణించగా దహన సంస్కారాల నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన తెలంగాణ రాజ్యాధికార ఐక్య సమితి అధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ (బుల్లెట్). కాగా ఇటీవలే 20 రోజుల క్రితం తన సతీమణి మరణించడం తో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. వారికి ఇద్దరు కుమార్తెలు వివాహం జరిగింది. నిరుపేద కుటుంబం అవడంతో ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్న సమయంలో విషయం తెలుసుకున్న పుల్ల శ్రీనివాస్ ( బుల్లెట్)గారు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక చేయూత అందించారు. తమ కాలనీ లో ఎవరు చనిపోయిన తన వంతు గా ఆర్థిక చేయూత అందించడానికి తప్పకుండా నేను ఉంటాను అని ధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శనిగరపు పవన్



,ఉపాధ్యక్షులు ఓస్కుల సునీల్, కొయ్యడ సునీల్ , మాట్ల శ్రీధర్, పుల్ల శ్రీకాంత్, జన్ను రమేష్, ఎల్తూరి రవీందర్ , ఎల్తూరి కుమార్, దుప్పటి సురేష్,పుల్ల మొగిలి మరియు తదితరులు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మ మరియు దసరా ఏర్పాట్ల పరిశీలన





**హనుమకొండ జిల్లా కమలాపూర్ అక్టోబర్ 07 ( ప్రజాజ్యోతి):**
కమలాపూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్, సిఐ, గ్రామ పెద్దలు మరియు సిబ్బంది తో కలిసి సద్దుల బతుకమ్మ,దసరా నిర్వహించే చెరువు స్థలాన్ని, గడి మైసమ్మ గుడిని, మరియు ఇతర ప్రదేశాలను పరిశీలించిన శ్రీయుత మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె. బాబు. సద్దుల బతుకమ్మ దసరా సందర్భంగా మండలంలోని సద్దుల బతుకమ్మ నిర్వహించే ప్రదేశాన్ని, అదేవిధంగా దసరా ఉత్సవాలు నిర్వహించే ప్రదేశాలను కూడా పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధికారులతో పాటు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టండి

- వర్ధన్నపేట శాసన సభ్యులు కే ఆర్ నాగరాజు
- కమీషనర్ తో కలిసి మామునూరు ప్రాంతంలో క్షేత్ర స్థాయిలో పర్యటన



**వరంగల్ సిటీ, అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి):**
రోడ్డు ప్రమాదాల నివారణకు తగు చర్యలు చేపట్టాలని వర్ధన్నపేట శాసన సభ్యులు కేఆర్ నాగరాజు అన్నారు. సోమవారం బల్దియా కమీషనర్ డా అశ్విని తానజీ వాకడే జాతీయ రహదారులు ఆర్%ఐ%బి మునిసిపల్ అధికారులతో కలిసి వరంగల్ ఆర్టీఏ కార్యాలయ కూడలి జంక్షన్ నుండి మామునూరు వరకు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ జిడబ్ల్యుఎంసీ పరిధి లో గల ఆర్టిఓ ఆఫీసు జంక్షన్ నుండి మామునూరు వరకు గల రోడ్డుపై తరచుగా రోడ్డు ప్రమాదాలు జరగడం నిత్యకృత్యంగా మారిందని, వర్షాకాలంలో వర్షపు నీరు నిలిచి ఉండడం వల్ల ప్రమాదాలకు హేతువుగా మారుతుందని, వీటి నివారణ కోసం రోడ్డు విస్తరణ చేపట్టడం, మూసి ఉన్న కల్వర్టును తెరిపించడం, లైటింగ్ ఏర్పాటు, రోడ్డు విస్తరణ చేపట్టిన అనంతరం డివైడర్ ల ఏర్పాటు, చీకటి సమయంలో ప్రమాదాల నివారణకు స్టడ్స్ (రేడియమ్ స్టిక్కర్స్) ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఇట్టి కార్యక్రమంలో బల్దియా ఎస్ఈ రాజయ్య, సిపి రవీంద్ర, ఈఈ లు శ్రీనివాస్, మహేందర్, డిఈ లు సారంగం, రంగారావు, ఏసీపీ తిరుపతి మరియు ఎన్ హెచ్, బల్దియా, ఆర్ %ఐ%బి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహా అన్నప్రసాద కార్యక్రమం



**పర్వతగిరి , అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి) :**
పర్వతగిరి మండల కేంద్రం వేణుగోపాలస్వామి యూత్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజు ప్రత్యేక పూజలు చేసి అనంతరం మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మలగన్న అమ్మ మూలపుటమ్మా దుర్గామాత దేవి శరన్నవరాత్రుల సందర్భంగా 5వ రోజు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టామని వేణుగోపాల స్వామి యూత్ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# సంబరాలు జరుపుకున్న బీఆర్ఎస్ నేతలు



**దేవరుప్పుల అక్టోబర్ 7, (ప్రజాజ్యోతి):-**
దేవరుప్పుల మండలం ధర్మాపురం గ్రామంలోని ఊర చెరువులోకి కెనాల్ ద్వారా నీళ్లు వచ్చి చెరువు మత్తడి పోస్తున్న సందర్భంగా గ్రామ బీఆర్ఎస్ నేతలు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. వారు మాట్లాడుతూ.. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కృషి ఫలితంగానే చెక్ డ్యాముల ద్వారా చెరువులలోకి నీళ్లు వస్తున్నాయని అన్నారు. చెరువు కట్ట మైసమ్మ గుడి వద్ద పూజలు చేశారు. కార్యక్రమంలో కొడకండ్ల మార్కెట్ వైస్ చైర్మన్ అనంతోజు కృష?మూర్తి, మాజీ వైస్ చైర్మన్ గండిపల్లి యాకయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు కన్నెబోయిన దేవరాజు, కార్యదర్శి ఎడెల్లి వెంకన్న, వార్డ్ మెంబర్ వంగాల యాకయ్య, వంగాల చిన్న యాదయ్య, దౌపాటి సుధాకర్, ఎడెల్లి, సైదులు అధ్యక్షుడు దౌపాటి అనిల్, కన్నెబోయిన చిన్న, యాకయ్య, ఖమ్మంపాటి యాకయ్య, ఉమ్మడి ధర్మాపురం ఎంపిటీసీ ఉపేందర్ తదితరులున్నారు.

# ఘనంగా మాజీ సర్పంచ్ రమేష్ నాయక్ జన్మదిన వేడుకలు



**గూడూరు అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి) :**
గూడూరు మండల మాజీ సర్పంచ్ సునావత్ రమేష్ పుట్టినరోజు వేడుకను గ్రామస్తులు వివిధ నాయకులు ఘనంగా నిర్వహించారు ఇందులో భాగంగా రమేష్ నాయక్ మాట్లాడుతూ గ్రామ ప్రజలను ఎప్పుడు అందుబాటులో ఉంటానని చెప్పారు అంతే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు హామీల పథకాలకు కట్టుబడి ఉందని అన్నారు. పార్టీకి సంబంధించి కార్యకర్తలకు అన్నివేళలా సహాయసహకారాలు అందిస్తూ అందరికీ అందుబాటులో ఉంటానని ఎలాంటి దిగులు లేకుండా కార్యకర్తలు అభిమానులు ఉండాలని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షుడు పాషా వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు వార్డ్ మెంబర్లు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి.. ఆరుగురుపై కేసు నమోదు



**నర్సంపేట:ప్రజాజ్యోతి :**
నర్సంపేట లోని శాంతి నగర్ లో గల వీరసరపు కాంతమ్మ అను ఆమె ఇంటి వద్ద కొందరు వ్యక్తులు డబ్బులు పెట్టి పేకాట ఆడుతున్నారని సమాచారం రాగ, నర్సంపేట ఎస్ఐ రవి కుమార్, ట్రైనింగ్ ఎస్ఐ దిలీప్, తమ సిబ్బంది తో అట్టి ఇంటి వద్దకి వెళ్లగా 1) చెన్నారపు మహేందర్ 2) నాతి సదానందం 3) రేకుల అనిల్ 4) నాసు రాకేష్ 5) కోట రమేష్ 6) వీరాసరపు కాంతమ్మ అనువారు డబ్బులు పెట్టి పేకాట అడుచుండగా పట్టుకొని వారిపై కేసు నమోదు చేసినారు.వారి వద్ద మొత్తం. 6440/- రూపాయలు మరియు పేక ముక్కలు స్వాధీనపరుచుకున్నారు. ఇకపై నర్సంపేటలో గాని చుట్టుపక్కల గ్రామాల్లో గాని ఎవరైనా పేకాట ఆడితే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటాము అన్నారు .

## పాలకుర్తి క్యాంప్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**పాలకుర్తి అక్టోబర్ 07( ప్రజా జ్యోతి )**

నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయన్ని సోమవారం వేద పండితులు ఆధ్వర్యంలో శాస్రోతత్వమైన మంత్ర ఉత్సరణల మధ్య పూజలు చేసి క్యాంప్ కార్యాలయం పునః ప్రారంభోత్సవం చేసినారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజవర్గంలో ప్రజలకు అలాంటి సమస్యలు వచ్చిన నాకు స్వయంగా చెప్పాలని, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి,అందరి సమస్యలు పరిష్కరించి నియోజకవర్గం అభివృద్ధికీ కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నియోజకవర్గ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు,పార్టీ కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.ర

## అమ్మలగన్నమ్మ చండికమ్మ చల్లంగా దీవించు...

**-చిలుకోడులో ఘనంగా భజన కార్యక్రమం**



**డోర్నకల్ అక్టోబర్ 7(ప్రజాజ్యోతి) :**

దసరా శరన్నవరాత్రుల మహోత్సవంలో భాగంగా డోర్నకల్ మండలంలోని చిలుకోడు గ్రామంలో గుండాబజార్ నవరాత్రి ఉత్సవాల్లో 5వ రోజు మహాచండి అవతారంలో దర్శనమిస్తూ కోరిన కోరికలు నెరవేర్చే తల్లిగా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడిపంటలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని గుండ బజార్ దుర్గ ఉత్సవ కమిటీ వారు అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం భవాని భజన కార్యక్రమాలు రంగ రంగ వైభవంగా జరిగాయి. గుండ బజారు ప్రాంగణంలో భవాని భజన మాలాధారణలో స్వాములు మాతలచే బజారు. మార్మోగేలాగా ఘనంగా నిర్వహించారు. అమ్మవారి భక్తి పాటలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు భవానీ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆస్పత్రి లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**



ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.ములుగు జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ లాల్ అధ్యక్షతన ఆస్పత్రి సిబ్బందితో బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే మహిళలకు అతిపెద్ద బతుకమ్మ పండుగ ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు అనేక రంగు రంగులపూలతో బతుకమ్మను పేర్చి సాయంత్రం సమయంలో బతుకమ్మ పాటలతో మహిళా ఉద్యోగులందరూ ఆడి పాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి సంవత్సరానికి ఒకసారి వచ్చే అతి పెద్ద పూల పండుగ బతుకమ్మ పండుగను మహిళలు ఎంతో సంతోషంగా జరుపుకుంటారని అన్నారు. ఈ పండుగను మహిళలంతా భక్తిశ్రద్ధలతో బతుకమ్మ పాటలతో బతుకమ్మ సంబరాలను ఉత్సాహంగా ఉల్లాసంగా జరుపుకుంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-బ్యాంకు అధికారుల మంటూ ఫోన్లు చేస్తే స్పందించకూడదు**

**-కార్డెన్ సర్చ్ లో 23 ద్విచక్ర వాహనాలు సీజ్**

**-జనగామ ఏసీపీ పార్థసారథి**



**బచ్చన్నపేట అక్టోబర్ 07(ప్రజాజ్యోతి):**

సైబర్ నేరాల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని బ్యాంకు అధికారుల మంటూ ఫోన్లు వస్తే స్పందించకూడదని జనగామ ఏసీపీ పార్థసారథి అన్నారు. సోమవారం సాయంత్రం మండలంలోని పోచన్నపేట గ్రామంలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వాహనాలను, బెల్టు షాపులను తనిఖీ చేసి కాటన్ బీర్లు. గుట్కా ప్యాకెట్లు, సరియైన పత్రాలు లేని 23 ద్విచక్రవాహనాలు పట్టుకుని స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ నేడు యువత డ్రగ్స్, గంజాయి, గుట్కా లాంటి మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారని అన్నారు. దానితో వారి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని తల్లిదండ్రుల ఆశయాలను తుంగలో తొక్కుతున్నారని అన్నారు. తల్లితండ్రులు వారి పిల్లల ప్రవర్తనను కలిపెడుతూ ఉండాలని సత్ ప్రవర్తన కలిగి ఉండేలా చూడాలన్నారు. వాహనాలను నడిపే సమయంలో తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో నర్మెట సీఐ అబ్బయ్య, ఎస్సైలు ఎస్కె హమీద్,నగేష్,శ్వేత, మధు,రాజబాబు. కానిస్టేబుళ్లు పలువురు పాల్గొన్నారు.

## అట పాటలతో ప్రభుత్వ ఆస్పత్రిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**బచ్చన్నపేట అక్టోబర్ 07(ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో డాక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఆస్పత్రి సిబ్బంది సోమవారం ఘనంగా. బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక అయినటువంటి బతుకమ్మ వేడుకలో మహిళా డాక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొని తీరొక్క తొమ్మిది రకాల పూలతో బతుకమ్మని పేర్చి పూజించి ఆటపాటలతో ఘనంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. మనం రాష్ట్ర పండుగ బతుకమ్మ ను మన రాష్ట్ర సాంప్రదాయ ఆచార వ్యవహారాలను భావితరాలకు అందజేయాలనే బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకున్నామన్నారు ఈ వేడుకల్లో డాక్టర్లు.డాక్టర్ సృజన డాక్టర్ మానస డాక్టర్ దీప్తి డాక్టర్ అరుణ డాక్టర్ ఝాన్సీ రెడ్డి డాక్టర్ రమ్య స్టాఫ్ నర్స్ రోహిణి స్టాఫ్ నర్స్ జ్యోతి స్టాఫ్ నర్స్ జయశ్రీ స్టాఫ్ నర్స్ శ్వేత స్టాఫ్ నర్స్ కవిత సి.హెచ్.ఓ జంగమ్మ అనురాధ లలిత ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## 28 ఫీట్లకర్ర పెన్నుకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు



**నర్సంపేట:ప్రజాజ్యోతి :**

నర్సంపేటకు పట్టణం విశ్వబ్రాహ్మణ కుటుంబానికి చెందిన కుదురుపాక జగదీష్ 28 ఫీట్ల కర్రతో పెన్నును తయారు చేయడం జరిగింది.దానిని గుర్తించి జగదీష్ కు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ఇవ్వడం జరిగింది. దీనితోపాటు పలు జాతీయ అవార్డులు కూడా రావడం జరిగింది. కావున నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో జగదీష్ కు శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ పెండెం రామానంద్, నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ పాలాయి రవి, నర్సంపేట పట్టణ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, విశ్వకర్మ రాష్ట్ర ఉపాధ్యక్షులు కురుమిళ్ళ సుదర్శన చారి తదితరులు పాల్గొన్నారు.

# బాల్య మిత్రుని కుటుంబానికి బరోసా

**- 60వేల మొత్తాన్ని మిత్రుని పిల్లల పేరున జమ**
**- భవిష్యత్ కు భరోసా ఇచ్చిన బాల్య మిత్రులు**

**పర్వతగిరి, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి)**

పర్వతగిరి మండలంలోని చింతనెక్కొండ గ్రామానికి చెందిన దబ్బెట విజయేందర్(కానిస్టేబుల్) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. కాగా 2006-07 బ్యాచ్ విజయేందర్ పదో తరగతి మిత్రులు ఆయన దశదినకర్మలో పాల్గొని విజయేందర్ ఇద్దరు బిడ్డల పేరున 60 వేల రూపాయలు సుకన్య సమ ృద్ధి యోజన పథకానికి డిపాజిట్ గా చెల్లించారు. అనంతరం విజయేందర్ కుటుంబానికి 10వేల రూపాయలు నగదును అందించి విజయెందర్ కుటుంబానికి బరోసా ఇచ్చారు. తోటి మిత్రుని పై అభిమానంతో ఇంత పెద్ద మొత్తంలో ఆర్థిక



సహాయం చేసిన ఘనత ఈ మిత్ర బ ృందానికే దక్కడం విశేషం. ఈ కార్రృయమంలో విజయేందర్ మిత్రులు కరి?క, శ్రీకాంత్,కత్తుల శ్రీశైలం,యాకన్న, కత్తుల శ్రీనివాస్,నీలం సుమన్, వెంకన్న, బొట్ల రమేష్, మట్ట వినయ్, జిల్లా అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగంలో వస్తున్న మార్పులపై రౌండ్ టేబుల్ సమావేశం

**- తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర బాధ్యులు నన్నెబోయిన తిరుపతి**

**హన్మకొండ, అక్టోబర్07(ప్రజా జ్యోతి):**

ఈనెల 14న తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణలో విద్యారంగంలో వస్తున్న మార్కులప రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నామని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర బాధ్యులు నన్నెబోయిన తిరుపతి,అటుకుల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల సుబేదారిలో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సన్నాహక సమావేశానికి తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర బాధ్యులు నన్నెబోయిన తిరుపతి,కడారి భోగేశ్వర్, అటుకుల శ్రీనివాస్ రెడ్డి లు హాజరై మాట్లాడుతూ ఈనెల 14న తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణలో విద్యారంగంలో వస్తున్న మార్పులపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నామని తెలిపారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి రెండు జిల్లాల వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు , ప్రొఫెసర్లు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు,విద్యార్థి సంఘాలు,మహిళా సంఘాలు,యువజన సంఘాల నాయకులు హాజరై చర్చలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రజా పరిపాలన తెస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా విద్యారంగా విధ్వంసం కొనసాగుతుందన్నారు. విద్యారంగ సంక్షోభం నుండి బయటపడడానికి




సరైన విద్యా విధానం తీసుకురాకుండా కొత్తగా వచ్చిన ప్రభుత్వం కొన్ని ఆకస్మిక అనాలోచిత చర్యలు చేపడుతుందన్నారు . 30 వేల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సరైన విద్యా సౌకర్యాలు కల్పించకుండా విద్యారంగంలో అంతరాల దొంతరలుగా మరొక రకమైన పాఠశాలలు నెలకొల్పడం సరైనదికాదన్నారు. అశాస్త్రీయంగా ఉన్న జీవో 25 ద్వారా పాఠశాల విద్యకు పునాదిగా ఉన్న ప్రాథమిక పాఠశాలలను మూసివేసే కుట్ర జరుగుతుందని తెలిపారు.విద్యారంగానికి బడ్జెట్ లో కేటాయించిన 7.3శాతం నిధులతో పాఠశాలల అభివ ృద్ధి జరగదన్నారు.ఈ కార్యక్రమంలొ హనుమకొండ, వరంగల్ జిల్లాల తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ బాధ్యులు కే.శ్రీనివాస్ ,ముత్యాల రఘుపతి, గొడిశాల సత్యనారాయణ, ఏ.గోవిందరావు, జి.వెంకటేశ్వర్లు,పి . మనోజ్ గౌడ్, నరసింహ స్వామి, ఉట్కూరు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి మెస్, క్యాటరింగ్ సర్వీసెస్ లను ప్రారంభించిన కూడా చైర్మన్ ఇనుగుల వెంకట్రామ్ రెడ్డి

**హన్మకొండ, అక్టోబర్07:**

హనుమకొండ లోని జిల్లా రిజిస్టర్ కార్యాలయం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన రెడ్డి మెస్ క్యాటరింగ్ సర్వీసెస్ లను కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఇంటి భోజనాన్ని మైమరిపించేలా రుచికరమైన భోజనం ఎప్పుడు ఎల్లప్పుడూ అందరికీ అందుబాటు ధరలలొ అందించనున్నట్లు తెలిపారు.




ముఖ్యంగా అన్ని శుభకార్యాలకు క్యాటరింగ్ సర్వీస్ లను అందించనున్నామని క్యాటరింగ్ లో వెజ్, నాన్ వెజ్ ఆర్డర్ను బట్టి కస్టమర్ల ఇష్టమైన పదార్థాలు తయారు చేయడంతో పాటు రుచికరమైన ఆహార పదార్థాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీణ గౌతమి, కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఝాన్సీ రెడ్డి తొందరగా కోలుకోవాలని మెట్లపై మోకాళ్ళతో నడచిన భక్తుడు

**పాలకుర్తి అక్టోబర్ 07( ప్రజా జ్యోతి )**

ఇటీవల తొర్రూరు మండల కేంద్రంలో షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదిక కూలడంతో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తొందరగా కోలుకోవాలని సోమవారం శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి గుట్ట



పైకి 365 మెట్లు మోకాళ్లపై నడిచిన భక్తుడు తొర్రూరు మండలం చీకటాయపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తండా రవి సోమన్న కు ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ నియోజకవర్గ పేద ప్రజల అభివ ృద్ధికి సహకరించే హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి తొందరగా కోలుకొని నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలని తెలిపారు.

## దుర్గాదేవికి ఘనంగా మహా అన్నప్రసాద వితరణ

**డోర్నకల్ అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి):**


డోర్నకల్ మండలంలోని చిలుకోడు గ్రామంలో మెయిన్ బజార్ దుర్గ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. 5వ రోజు మహా చండి అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు. గత తొమ్మిది వార్షికోత్సవలుగా అక్కడి ప్రజలకు అనుకున్న కోరికలు నెరవేర్చే తల్లిగా ప్రగాఢ నమ్మకం.అక్కడి భక్తులు అంగరంగ వైభవంగా



దేవీ నవరాత్రులు జరుపుకుంటున్నారు. సోమవారం మెయిన్ బజార్ దుర్గ ఉత్సవ కమిటీ వారిచే మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దుర్గ ఉత్సవ కమిటీ వారు. ప్రతిరోజు వేరు వేరు అవతారంలో రూపాలు మారుస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిషేధించిన నాటు సారా అమ్మితే కఠిన చర్యలు ఎక్సైజ్ సీఐ సంతోష్ రెడ్డి

మండలం లోని మల్లంపల్లి గ్రామ పరదిలోని హట్య తండ గ్రామ పంచాయతీ లచ్య తండాకు చెందిన లకావతు రాక్రూ, తండ్రి రాములు నాటు సారా అమ్ముతూ పట్టు పడ్డాడని సోమవారం ఎక్సైజ్ సీఐ సంతోష్ రెడ్డి తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం అక్టోబర్ 1న ద్విచక్ర వాహనంపై



వెళ్తున్న వారిని అనుమానించి వెంబడించగా బైక్ ను వదిలి పారిపోయాడు. వదిలి వెళ్లిన బైక్ పై నాలుగు లీటర్ల నాటు సారాను గుర్తించి బండిని సీజ్ చేసి నిందితుని కొరకు గాలించగా ఐదో తారీకు ఉదయం పట్టుపడ్డా వ్యక్తిని తహసీల్దార్ శ్రీనివాస్ వద్ద బైండోవర్ చేసి కేసు బుక్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ నిషేధించిన నాటు సారా అమ్మిన త్రాగిన వారికీ కఠిన చర్యలు తీసుకుంటామనీ హెచ్చరించారు.

## రైతుల కోసం కలెక్టర్ కు వినతిపత్రం...



హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 07, ప్రజా జ్యోతి :

రైతు భరోసా 15000 రూపాయలు, ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల వరకు రుణ మాఫీ చేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య కు వినతి పత్రం ఇచ్చిన రైతు రక్షణ కమిటీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు, ఈ సందఠరేగా కిషన్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతులకు రైతు భరోసా ఇవ్వకపోవడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని, రైతుల కష్టాన్ని ప్రభుత్వం ఆలోచించి తక్షణమే రుణమాఫీ చేసి, రైతు భరోసా అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న కుడా చైర్మన్ ..

**– స్వాగతం పలికిన అర్చకులు, ఆలయ అధికారులు.**



హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 07, ప్రజా జ్యోతి :

భద్రకాళి అమ్మ వారిని వరంగల్ కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి దర్శించుకున్నారు. సోమవారం దేవి శరన్నవరాత్రులు పురస్కరించుకొని వరంగల్ శ్రీ భద్రకాళి దేవస్థానంలో శ్రీ దేవీ శరన్నవరాత్రి (దసరా) మహొూత్సవము లో ఐదవ రోజు శ్రీ రాజ రాజేశ్వరి లలిత త్రిపుర సుందరి మాత దర్శనం సందఠరేగా వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి దర్శించుకున్నారు. భద్రకాళి ఆలయాన్ని సందర్శించేందకు వచ్చిన సందఠరేగా అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు. భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితుల నుంచి ఆశీర్వచనాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఇనుగాల మాట్లాడుతూ ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని కోరుకుంటూ అందరికి సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం.

హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 07, ప్రజా జ్యోతి.

ఐనవోలు మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన దౌత్ బాజీ శ్రావణీ (17), కూకట్ల రాజు(25) నిన్న సాయంత్రం వ్యవసాయ పనులు చేస్తుండగా పిడుగుపాటుకు గురై మరణించడంతో మాజి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారి పార్థివదేహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులును పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణహితానికి క్లాత్ బ్యాగులను వినియోగించాలి

**– జిల్లా కలెక్టర్ ప్రావిణ్య.**

హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 07, ప్రజా జ్యోతి.

పర్యావరణ హితానికి క్లాత్ బ్యాగులనే వినియోగించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ కలెక్టరేట్ లోని కానారేన్స్ హాలులో మెప్మా ఆధ్వర్యంలో తయారుచేసిన పర్యావరణహిత క్లాత్ బ్యాగులను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందఠరేగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణానికి ముప్పు కలుగుతుందని, కాబట్టి పర్యావరణహితానికి క్లాత్ బ్యాగులనే వినియోగించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా జిల్లా కలెక్టరేట్ లో ప్లాస్టిక్ బాటిళ్ల నియంత్రణకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. దీంతో ప్లాస్టిక్ రహిత ప్రాంగణంగా కలెక్టరేట్ ఉండేటట్టు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ కూడా ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిస్థాయిలో తగ్గించుకొని పర్యావరణహిత బ్యాగులు, ఇతర వస్తువులనే వినియోగించాలన్నారు.




పర్యావరణహితం కోసం మెప్మా ఆధ్వర్యంలో క్లాత్ బ్యాగులను తయారుచేసి అందుబాటు ధరలలో తీసుకురావటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వై.వి. గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్ డాక్టర్ కె నారాయణ, మెప్మా అధికారులు రజిత రాణి, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రతిపక్షాలకు కనపడటం లేదా..

**– 18వేల కోట్లతో రుణమాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**– చేసిన పనిని చెప్పలేకనే సామజిక మధ్యమాల్లో దుష్ప్రచారం**

**– ప్రభుత్వంపై మురద జల్లడమే పనిగా వెళ్తున్న కల్వకుంట్ల కుటుంబం**

**– కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**

**– బతుకమ్మ పండుగ ముందే ఆడబిడ్డల కళ్ళలో ఆనందం చూడాలనే చెక్కుల పంపిణి**

**– వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



హన్మకొండ, అక్టోబర్07(ప్రజా జ్యోతి):

బతుకమ్మ పండుగ ముందుగానే ఆడబిడ్డల కుటుంబాల్లో పండుగ చూడాలానే ముందుగా చెక్కులను పంపిణి చేస్తున్నామని, చేసిన అభివృద్ధి ప్రతిపక్షాలకు కనపడటం లేదా అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం కాజిపేట మండలానికి సంబందించిన 29మంది లబ్దిదారులకు 2903364 రూపాయల విలువచేసే కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలొ లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత చరిత్రలో నిలిచిపోయే విధంగా రైతులకు రూ. 18వేల కోట్లతో రుణమాఫీ చేసింది, ఇంకా రుణ విముక్తి కానీ రైతులకు కూడా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేసిందని అన్నారు. ఎళీళీణమాఫీ చేస్తే రాజీనామా చేస్తా అని పలికిన నాయకుడు ఈ రోజు దొంగ మాటలు మాట్లాడుతున్నారు. ప్రజలే పక్కన పెట్టిన మమ్మల్ని కాదు అన్నట్టు వ్యవహారిస్తున్నారని అన్నారు. ప్రజల సంక్షేమమే పరమాపదిగా ముందుకు వెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేసే ప్రతిపక్ష పార్టీలకు ప్రజల బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వాలు వేల కోట్లు లక్షల కోట్లు అంటూ సోషల్ మీడియాలలో వార్తలలో పత్రికలలో గాలిలో మేడలు కట్టిన మాదిరి చూపెట్టిన కూడా కాంగ్రెస్ పార్టీ ఆచరణలో పెట్టిందని అన్నారు. దూర దేశాలలో ఉంటూ కొన్ని చిన్న చిన్న యూట్యూబ్ ఛానల్ లు ఏర్పాటు చేసుకుని ప్రభుత్వం పై నిందలు వేయడమే పనిగా పెట్టుకున్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గత ప్రభుత్వ హయాంలో మిగిలిపోయిన సీఎం సహాయ నిది చెక్కులను సైతం తీసుకు వచ్చి పంపిణి చేయడం జరుగుతుందన్నారు. క్యాంప్ కార్యాలయంకు వచ్చిన ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్బంగా 5మంది లబ్దిదారులకు 200500 రూపాయల విలువగల సీఎం సహా నిది చెక్కులను లబ్దిదారుల కుటుంబాలకు అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు జక్కుల రవీందర్,మామిండ్ల రాజు, సయ్యద్ విజయ రాజాలి, ఏనుగు మానస రామ్ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ అబూబకర్,కుమారస్వామి,సుంచు అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తహసిల్దార్ భావ్ సింగ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చండి మాత అవతారంలో అమ్మవారు.

హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 07, ప్రజా జ్యోతి :



పరకాల పట్టణంలోని కనకదుర్గమ్మ,మదన పోచమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 5 వ రోజు చండి మాత అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజల అనంతరం పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగురి భిక్షపతి,పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనితా రామకృష?, వైస్ చైర్మన్ రెగూరి విజయపాల్ రెడ్డి, కుంకుమేశ్వర ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గంధే వెంకటేశ్వర్లు, అన్నదాత బండి రాజు(శివ వైన్స్) భక్తులకు అన్న ప్రసాద వితరణ(అన్నదానం) చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండి సారంగపాణి, దేవునూరి మేఘనాథ్, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, గౌరిశెట్టి సాంబశివుడు,నాగెల్లి రంజిత్, ఇంగిలి వీరేష్ రావు, మూసినిపల్లి శివ ప్రసాద్, కంచం రవితేజ,సత్యం, పింటు, దాసరి సాయి, రాకేష్, వర ప్రసాద్ , శివప్రసాద్, మనోహర్, పప్పులు, మార్గోడు నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలంతా ఏకతాటిపైకి రావాలి...

- మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య
- మాస్టర్ జీ కాలేజీలో బీసీ ధూందాం సన్నాహక సమావేశం
- 14 మండలాల నుంచి హాజరైన ప్రతినిధులు
- బీసీ జేఏసీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన సుందర్ రాజ్ యాదవ్



**హన్మకొండ, అక్టోబర్07(ప్రజా జ్యోతి):** రాజ్యాధికారం కోసం, సామాజిక న్యాయం కోసం బీసీలంతా ఏకతాటిపైకి రావాలని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య అన్నారు. సోమవారం మాస్టర్ జీ కాలేజీ కాన్ఫరేన్స్ హాల్‌లో బీసీ జేఏసీ కన్వీనర్, కుడా మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్ అధ్యక్షతన బీసీ ధూందాం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ బీసీలంతా ఏకతాటిపైకి రాజ్యాధికారం దిశగా పోరాటాలు చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అగ్రవరా?లు బీసీలను కులాలవైజ్ గా చీల్చి వారి పిఠాలు కదలకుండా చూసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలు ఏకమైతే వారి పీఠం కదిలే అవకాశం ఉంది కాబట్టే మనల్ని ఏకం కాకుండా విచ్చిన్న రాజకీయాలు, తాయిలాలు ఇస్తూ మనల్ని ఏకం కాకుండా అడ్డుకుంటున్నారని, ఇప్పటికైనా వారి కుట్రలను అర్థం చేసుకోని బీసీలు ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. బీసీలకు రాజ్యాధికారం కావాలంటే బీసీ జనగణన ఒక్కటే పరిష్కార మర్గామని సూచించారు. బీసీ కులాలన్నీ రిజర్వేషన్ల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.బీసీ జేఏసీ కన్వీనర్, కుడా మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ఈడబ్ల్యూఎస్ వారికి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలవుతున్నాయని చెప్పారు. దేశ వ్యాప్తంగా బీసీ కులగణన చేయాలని డిమాండ్ చేశారు.బీసీ రిజర్వేషన్లను సాధించాలంటే గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో బీసీ సంఘాలన్నీ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని చెప్పారు. బీసీ ఉద్యమం బలపడాలంటే ముందుగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై ద్రుష్టి సారించాలని అన్నారు. ఆ ఎన్నికల్లో వార్డు మెంబర్ నుంచి సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జెడ్పీటీసీ వరకు అన్నీ బీసీలే కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆ దిశగా మనం పనిచేస్తే కచ్చితంగా బీసీల రాజ్యాధికారం సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆగ్రవరా?ల పునాధులు గ్రామాల్లోని వాడల్లోనే ఉన్నాయని, వాటిని అక్కడి నుంచే పెకిలించే పని మొదలు పెట్టాలని, ఆ దిశగా బీసీలు ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. మాజీ ఓఎస్ డీ, ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ మాట్లాడుతూ బీసీ ఉద్యమం పోరాటాల ఖిల్లా ఓరుగల్లు నుంచే ప్రారంభిద్దామని, తెగించి కొట్లాడుదామన్నారు. ఓరుగల్లు కేంద్రంగా బీసీ ఉద్యమం మొదలైందని, దీన్ని ఉధ ృతం చేస్తామన్నారు. బీసీల కోసం బీపీ మండల్, కేంద్ర మాజీ మంత్రి శివశంకర్ పాత్రను మరువలేమని కొనియాడారు. పార్టీలకతీతంగా బీసీ ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.దేశ వ్యప్తంగా బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ప్రముఖ వైద్యులు డాక్టర్ కాళీప్రసాద్ అన్నారు. మేం ఎంతా మాకు అంతా అనేవిధంగా మన వాటా మనకు దక్కేంత వరకు పోరాటం చేయాలని, ఏదైనా పోరాడితే సాధ్యమవుతుంది తప్పా అడుక్కుంటే రాదన్నారు. ఇప్పటికైనా బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేయాలన్నారు. బీసీల రాజ్యాధికారం కోసం ప్రతీ బీసీ కంకణం కట్టుకోవాలని అప్పుడే మనం అనుకున్న లక్ష్యం నెరవేరుతుందన్నారు. బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేయడంతో పాటు రాజ్యాధికారం దిశగా తీసుకెళ్లేందుకు రంగం సిద్ధమవుతోంది. అందులో భాగంగానే జిల్లా బీసీ జేఏసీ రూపుదిద్దుకుంటోంది. సోమవారం జరిగిన బీసీ జేఏసీ ధూందాం కార్యక్రమంలో బీసీ జేఏసీ చైర్మన్ గా సుందర్ రాజ్ యాదవ్ ను 14 మండలాల నుంచి వచ్చిన ప్రతినిధులు ఏకగ్రీవం ఎన్నుకున్నారు. త్వరలో హన్మకొండ జిల్లా పూర్తి స్థాయి కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పూర్తి స్థాయి కమిటీ ఏర్పాటు తర్వాత బీసీ ఉద్యమాన్ని మరింత ఉద్రుతం చేయడంతో పాటు గ్రామగ్రామాన బీసీలను ఐక్యం చేస్తూ గ్రామ కమిటీలు, మండల కమిటీల నిర్మాణం కూడా చేయనున్నట్లు నూతన చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ ప్రకటించారు. రానున్న స్థానిక సంస్థలే గీటురాయిగా పని చేస్తామని తెలిపారు. ఆ ఎన్నికల్లో బీసీ సత్తా ఏంటో చూపిస్తామన్నారు. దానికి అనుగుణంగా బీసీలంతా ఏకతాటిపైకి రావాలని, తనకు అన్ని విధాల సహాయ సహకరాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేణు మాధవ్ గౌడ్, పులి రజినీ కాంత్, నరెడ్ల శ్రీధర్, మునిగాల సమ్మయ్య, కావటి స్వామీ, ఆకారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు సేవలు మరింత విస్తృతపరచాలి..

- 2 వేల కోట్ల టర్నోవర్ సాధించిన సందర్భంగా సిబ్బందికి శుభాకాంక్షలు
- రుణమాఫీ పొందిన రైతులకు తిరిగి కొత్త రుణాలు అందించాలి
- రుణమాఫీ కానీ రైతులకు సరైన పత్రాలు సమర్పించి రుణమాఫీ అందేలా చూడాలి
- తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు
- బ్యాంకు మేనేజర్లు, సిఈఓలతో సమీక్ష సమావేశం

**హన్మకొండ, అక్టోబర్07(ప్రజా జ్యోతి):** వరంగల్ జిల్లా సహకార కేంద్ర ప్రధాన కార్యాలయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు అధ్యక్షతన డిసిసిబి బ్యాంక్ మేనేజర్లు , సీఈఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రవీందర్ రావు ముందుగా బ్యాంక్ ద్వారా 2 వేల కోట్ల టర్నోవర్ సాధించిన శుభ సందర్భంగా బ్యాంక్ సిబ్బందితో కలసి కేక్ కట్ చేశారు. దీనికి సహకరించిన బ్యాంక్ పాలక వర్గానికి, ఉద్యోగ మిత్రులకు,సహకార సంఘాల అధ్యక్షులకు, ఖాతాదారులకు చైర్మన్ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రవీందర్ రావు మాట్లాడుతూ రుణ మాఫీ 2024 కింద లబ్ధి పొందిన రైతులకు త్వరగతిన తిరిగి కొత్త పంట రుణాలు ఇవ్వవలసిందిగా సూచించారు. బ్యాంకింగ్ సేవల విషయంలో ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరతగతిన అందించాలని సూచించారు.అదేవిధంగా అర్హత గల రైతులకు సంబంధించిన ఇన్వాలీడ్, ఆదార్ లు గా ఉన్నటువంటి ఎర్రర్ లను ప్రభుత్వం వారి అనుమతితో సరియైన ఆధార్ కాపీలను సమర్పించి రైతులకు లబ్ధి చేకూరేలా చేయాలని సూచించారు.అర్హులైన రైతుల యొక్క రుణాలను ప్రభుత్వానికి సమర్పించడంలో అలసత్వాన్ని ప్రదర్శించిన సంఘాల సిబ్బందిని భాద్యులను చేయవలసిందిగా సంబధిత డిసిఓ లకు సమాచారం ఇవ్వాలని బ్యాంక్ సీఈఓ లను ఆదేశించారు.లోన్ రికవరీ మరియు పాలసీ మార్గదర్శకాలపై,విద్య రుణాలు,దీరకాలిక రుణాలు, బంగారం రుణాలు,డిపాజిట్స్ పై వారు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలొ సీఈఓ వజీర్ సుల్తాన్, జిఎం ఉషా, డిజిఎం అశోక్, ఏజిఎంలు మధు,స్రవంతి,క ృష? మోహన్,రాజునాయక్,వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్లు,సీఈఓలు తదితరులు పాల్గొన్నారు.

## వేయి స్తంభాల శ్రీ రుద్రేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే నాయిని దంపతులు ప్రత్యేక పూజలు





**హన్మకొండ, అక్టోబర్07(ప్రజా జ్యోతి):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం వేయి స్థంబాల ఆలయంలో శ్రీ రుద్రేశ్వరా స్వామి వారికీ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నీలిమ రెడ్డి దంపతులు, కుమార్తె గోదారెడ్డి, అల్లుడు విషు?వర్ధన్ రెడ్డి తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను పండితులు వేదమంత్రోత్సనుల మధ్య ఆశీర్వదించారు.దుర్గమాత అమ్మవారికి లక్ష పుష్పార్చన చేసిన ఎమ్మెల్యే దంపతులు అమ్మవారి షావ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గుండ్ల సింగారంకు చెందిన వ్యక్తి అదృశ్యం..



**హన్మకొండ, అక్టోబర్07(ప్రజా జ్యోతి):** హనుమకొండ గుండ్ల సింగారం కు చెందిన నల్ల ఐలేశ్వర్ (68) అనే వ్యక్తి ఈనెల6 న ఉదయం 10:00 గంటల సమయంలో కంటి పరీక్ష చేయించుకొనుటకు బయటికి వెళ్తున్నానని తన కుటుంబ సభ్యులకు చెప్పి తిరిగి ఇంటికి రాలేదని తన తండ్రి కనిపించడం లేదని తన కుమారుడు నల్ల శరత్ కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇచ్చినాడు అతని పిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నము అని కాకతీయ యూనివర్సిటీ పోలీసులు తెలిపారు.ఈ వ్యక్తి ఎక్కడైనా కనిపిస్తే 9581626365, 6305096828, 9440239830 నెంబర్లపై సంప్రదించాలని వారు కోరారు.